VISALAANDHRA VIJAYAWADA—Phone No. 370

విశాలాంధ్ర

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

పంచుట 2 ★ విజయవాడ : శుక్రవారం; జనవరి 8; 1954 ★ సంచిక 293

"తప్పులారేట్లు హెచ్చించబడవు"
అధికారయుత ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 6

తప్పుల రేట్లను హెచ్చించే ఆలోచన ప్రభుత్వానికి ప్రస్తుతం లేదని తెలుపుతూ, నేడు రవాణాశాఖ మంత్రిత్వశాఖనుండి ఒక ప్రకటన వెలువడింది.

త్వరలోనే తప్పులారేట్లను హెచ్చించవచ్చునని మంత్రి లక్ష్మీకాంత్ అస్సాంలో ప్రసంగిస్తూ చెప్పినట్లు పత్రికల్లో ప్రచురించబడిన వార్తలను పురస్కరించుకొని ఈ ప్రకటన చేయబడింది.

మాస్టర్ తారాసింగ్‌కు వ్యతిరేకంగా కలకత్తాలో ప్రదర్శనలు

కలకత్తా, జనవరి 7

అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ ఈనెల 9 వ తేదీన ఇక్కడకు రాగానే స్థానిక సిక్కులు పలువురు స్థేమతలో బ్రహ్మాండమైన వ్యతిరేక ప్రదర్శనాలు చేయగా ఆయనను రెండు గంటలపాటు పోలీసు కస్టడీలో కాపాడవలసి వచ్చింది. ఆయన అభివృద్ధి నిరోధక చర్యలను సిక్కులు గర్హించారు.

మద్యనిషేధ సంఘం : ప్రజలను మభ్యపెట్టడానికి ఒక ఎత్తు

ఎక్సయిజు పద్దుపై ప్రసంగిస్తూ ప్రతిపక్షనాయకుడు శ్రీ నాగిరెడ్డిగారి విశాతవిమర్శ

★

నాలుగువోట్ల తేడాతో కోత తీర్మానం ఓటమి

ప్రభుత్వానికి నడింపల్లి, ప్రగడ కోటయ్య బొజ్జా అప్పలస్వామిగార్ల మద్దతు

["విశాలాంధ్ర" విలేఖరి]

కర్నూలు, జనవరి 7

మద్యనిషేధ విధానాన్ని రద్దుచేయడానికి మారుగా ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమించడం, ప్రజలను మభ్యపెట్టడానికి, తమలో పేర్వడ్డరాజకీయ ప్రతిష్టంభన నుండి బయట పడ్డానికి ప్రభుత్వంవేస్తున్న ఎత్తుతప్ప మరొకటి కాదని ప్రతిపక్ష నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు నేడు ఆంధ్ర శాసనసభలో ఎక్సయిజు పద్దుపై ప్రసంగిస్తూ ప్రభుత్వాన్ని విమర్శించారు.

నేడు ఆంధ్ర శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయానంతరం ఎక్సయిజు పద్దుపై నిన్న ప్రారంభించిన చర్చ తిరిగి కొనసాగింది.

మద్యనిషేధ విధానాన్ని రద్దు చేయాలని ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ ఎం. వెంకటనుబ్బారెడ్డిగారు ప్రతిపాదించిన కోత తీర్మానం వోటుకు వచ్చి వీగిపోయింది.

తీర్మానానికి అనుకూలంగా 65 వోట్లు వ్యతిరేకంగా 69 వోట్లు వచ్చాయి.

శ్రీ ప్రగడ కోటయ్య, నడింపల్లి సరసింహారావు, బొజ్జా అప్పలస్వామిగార్లు ప్రజలకు తామిచ్చిన వాగ్దానాలను విస్మరించి పడిపోయే ప్రభుత్వానికి బోటుకర్రలు నిలబెట్టారు.

ఎక్సయిజు పద్దుపై శాసనసభలో మొత్తం 17 మంది సభ్యులు ప్రసంగించారు.

ప్రతిపక్ష నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు కొనసు ప్రతిపక్ష సభ్యుల వాదనలన్నిటినీ సమీక్షిస్తూ యిలా ప్రసంగించారు:

మద్యనిషేధం రద్దుసమస్య ఉమ్మడి మద్రాసు శాసనసభలోనే చర్చకు వచ్చింది. ఈ సమస్యను సమగ్రంగా పరిశీలించేందుకు ఒక విచారణ సంఘాన్ని నియమించాలనిఅప్పుడు ప్రతిపక్షం కోరినమాట వాస్తవమే. కాని అది జరిగి ఇప్పటికి రెండేళ్ళయింది. ఈ రెండేళ్ళలోనూ మనం ఎంతో అనుభవాన్ని గడించాం. అటువంటప్పుడు పూర్తిగా విఫలమైన ఈ మద్యనిషేధ చట్టాన్ని రద్దు చేయడానికి మారుగా ఈ విచారణసంఘాన్ని నియమించడం ఎందుకు ?

అసలు కాంగ్రెసు ప్రభుత్వం ఏ కమిటీ నియోగమను అట్లాగే పెట్టి ది. ఎన్ని సమస్యలైన ఎన్ని కమిటీలు నియమించలేదు. ఎన్ని నివేదికలను స్వీకరించలేదు కాంగ్రెసు ప్రభుత్వాలు. ఆ ప్రభుత్వాలు నియమించే కమిటీల అనుభవాన్ని పురస్కరించుకొని, ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి మద్యనిషేధాన్ని వెంటనే రద్దుచేయాలని కోరుతున్నాం.

మద్యనిషేధం వేదల పాలిటి పెన్నిధి అని అంటున్నారు. కాని మద్యపానంపై నిషేధాలు పెంచడంవల్ల పోయిన ఆదాయాన్ని రాబట్టడానికి అమ్మకం పన్నును పెంచారు. ఈ అమ్మకంపన్ను పెట్టేముందుకొనే దెవరు ? పేదలకాదా ? ఇంకకీ ప్రజల ఆర్థిక స్థితి బాగుపడి, వారి సాంస్కృతిక స్థాయి పెరగనిదే మనం ఇటువంటి సైకిళ్ళ చట్టాలు వేటినీ అమలుపరచలేం. తులా దండంతోనూ నిర్బంధ విధానాలతోనూ చట్టాలు అమలు జరపగల సమర్థత కలుగుకొనడం పట్టి భ్రమ.

ఇది చాలా ఈ చట్టం ప్రభుత్వం తన పార్టీ ప్రయోజనాలను సమర్థించుకొనడానికి చక్కగా ఉపయోగ పడుతోంది. గుంటూరుజిల్లాలో పెద్దఎన్నికలనాడు ఇదొక దొంగసారా వుందనే మిషతో పోలీసులు ప్రజలను అరెస్టుచేసి జైళ్లకు పంపించారు.

మద్య నిషేధపిబ్బంది దురాగతాలనుగురించి ప్రజలు ప్రభుత్వానికిఎన్నో ఫిర్యాదులుపంపించారు. కాని ప్రభుత్వం వాటిని ఖాతరు చేయలేదు. అనంతపురంజిల్లా కలెక్టరుపైన కూడా అనేక ఫిర్యాదులు పంపించారు. కాని ప్రభుత్వం వాటినన్నింటినీ పెడచెవిని పెట్టింది.

ఇంతకీ ప్రభుత్వం ఈ మద్యనిషేధ విధాన విచారణకు కమిటీని నియమించడంలో వుద్దేశం ప్రజలను మభ్యపెట్టడానికి తప్పనిదే మరేమీ కాదు. ఈ కమిటీ నివేదిక వచ్చేసరికి ఎన్నికలు అయిపోతాయి. ఆ తరువాత ఈ కమిటీ నివేదికను పట్టించుకొనే వారెవరు ? అందుచేత ఈ కమిటీ నియామకం ప్రజలను మభ్యపెట్టడానికి ఒక ఎత్తు మాత్రమే.

(మిగతా 4 వ పేజీలో)

అసెంబ్లీ హాలులో అమెరికా పిలిం!

ప్రదర్శించ నీయబోమని ఆంధ్రముఖ్యమంత్రి వాగ్దానం

కర్నూలు, జనవరి 6

నేటి మధ్యాహ్నం శాసనసభ సమావేశం జరుగుతుండగా యూసిస్ (అమెరికా ప్రచారశాఖ) వారి ఫిలిం ప్రదర్శనకు సంబంధించిన వాగ్వివాదం శాసన సభ్యులకు అందించబడ్డాయి.

ప్రతిపక్ష సభ్యులు శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి, మోటూరు హనుమంతరావుగారలు యీ వుపన్యాసాన్ని స్పీకరు దృష్టికి తెచ్చి యిందుకు ప్రభుత్వాను మతి వున్నదా? అని ప్రశ్నించారు

ముఖ్య మంత్రి ప్రకాశంగారు లేచి యీ విషయం మంత్రులకు తెలియదనీ అ వాగ్వివాదం చూచి తర్వాత అభిప్రాయం చెబుతామన్నారు.

వెంటనే శ్రీ సి. వి. కె. రావు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగార్లు లేచి "నేటి సాయంత్రమునుండే అసెంబ్లీ హాలులో ప్రదర్శన ఏర్పాటు చేశారు"అన్నారు.

ముఖ్యమంత్రి "యీరోజు ప్రదర్శనం జరగదు"అని ఘట్టిగా వాగ్దానమిచ్చారు. (వి. వి)

యూరోపియన్ భాషల్లోకి భారతీయ ప్రామాణిక గ్రంథాల అనువాదం

ఎనిమిదింటిని ప్రచురించడానికి ఐ. రా. స. సంస్థ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 6

భారతీయ భాషల్లోవున్న ఎనిమిది ప్రామాణిక గ్రంథాలను ఇంగ్లీషు, ఫ్రెంచి, పిలిపినో స్పానిష్ భాషల్లో త్వరలోనే అనువదించి ప్రచురించడానికి విశ్వరాజ్యసమితికి చెందినఆర్థిక, శాస్త్ర,సాంస్కృతిక సంస్థ నిర్ణయించుకొన్నదని నేడు ఆ సంస్థకు చెందిన డేవిడ్ కరాల్ తెలియజేశారు.

ఆ గ్రంథాలిని :

ప్రేమచంద్ రచన 'గోదాన్' (ఉర్దూ) బంకిమ్ చటర్జీ రచన "కృష్ణకాంతుని మరణ శాసనం" (బెంగాలీ) తిరువల్లూర్ రచన "తిరుక్కురల్" (తమిళం) కబన్ రచన "కంబ రామాయణం" (తమిళం) జ్ఞానేశ్వర్ రచన "జ్ఞానేశ్వరి"(మరాఠీ) తులసీదాస్ రచన 'అర్థంగ' (మరాఠీ) తులసీదాస్ "రామచరిత" (హిందీ) జయశంకర్ ప్రసాద్ రచన "కామాయని" (హిందీ)

భారత విద్యా విభాగాన్ని పూర్తిగా మార్చివేయాలని ఆలిండియా రేడియోలో ప్రసంగిస్తూ డాక్టర్ కేస్కార్ సూచించారు.

శాసనసభ ప్రశ్నోత్తరాలు

రాజధాని మార్చేవుద్దేశం ఆంధ్రప్రభుత్వానికి లేదట

ముఖ్యమంత్రి ప్రకాశంగారి ప్రకటన

["విశాలాంధ్ర" విలేఖరి]

కర్నూలు, జనవరి 7

రాజధానిని కర్నూలునుంచి తగలించే వుద్దేశం ప్రభుత్వానికే మాత్రమూ లేదని ముఖ్యమంత్రి ప్రకాశంగారు నేడాంధ్రశాసనసభ ప్రశ్నోత్తరాలసమయంలో ప్రకటించారు.

నేడు ఆంధ్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆంధ్ర రాజధానిని కర్నూలు నుంచి తరలించే వుద్దేశం ప్రభుత్వానికేమైనా వుందా? అని మూడు జాతీయతాస్వామిగారు (కమ్యూనిస్టు) అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ముఖ్యమంత్రి ప్రకాశంగారు పై విధంగా ప్రకటన చేశారు.

శ్రీ సి.వి. కె. రావు (కమ్యూనిస్టు): రాజధాని మారకపోతే మంత్రివర్గం మారబలసి వస్తుంది కాబట్టి ఈ విషయమై ఇప్పుడు స్పష్టంగా తెలుపుతారా అని కోరుతున్నాం.

ముఖ్యమంత్రి దీనికి జవాబేమీ ఇవ్వకుండా నవ్వి వూరుకున్నారు.

శ్రీ జాగిరెడ్డి : మంత్రులం రాజధాని సమస్యపై శాసన సభలో ఒక ప్రకటన చేస్తే బాగు మరొక ప్రకటన చేస్తున్నారు. పర్యటనకు వెళ్ళినప్పుడు ఇంకొక ప్రకటన చేస్తున్నారు. ఇందులో ఒకదాని కొకటి చుక్కెదురుగా వుంటున్నాయి. అందుకని ప్రభుత్వంవారి అసలు వుద్దేశ మేమిటో తెలుసుకొన గోరుతున్నాం.

ముఖ్యమంత్రి : మంత్రులలో అనేక అభిప్రాయ భేదాలుంటాయి. ఇంకొక విషయానికి నే నేమంటానో దాని కేమంటారో అని తెలియదు. అసలు బడ్జెటు సమయంలో ప్రభుత్వం రాజధాని సమస్యపై ఒక ప్రకటన చేయకపోయుండేది. ఇప్పుడీ బడ్జెటు డిమాండులన్నిటినీ అమోదించండి వచ్చేసమావేశాలలో రాజధానిసమస్యను చించుకుందాం.

శ్రీ నండా వారాయణస్వామి (కాంగ్రెస్) గారి ప్రశ్నకు సమాధానం చెబుతూ పారిశ్రామిక, విద్యామంత్రి శ్రీ బలుసు పట్టాభిరామారావుగారిలా అన్నారు.

చేనేత కాంగ్రెసుకు సహాయం

"చేనేత సంఘాల వారి వద్ద నిల్వవున్న బట్టలను కొనడానికై ఆంధ్ర చేనేత పనివారల కాంగ్రెసుకు రుణం ఇచ్చే విషయం ఆలోచిస్తున్నాం.

"చేనేత వస్త్రాలకు దేశంలోను విదేశాలలోను, మార్కెటు కనుక్కోడమే చేనేత పరిశ్రమకున్న ఇబ్బంది.

"చేనేత వస్త్రాల అమ్మకం దేశాలలో వ్యాపింపచేయడానికై, అమ్మకం దుకాణాలను ఏర్పరచాలనీ, వస్త్ర త్రయాదీకరణను నిలుపుచేయాలనీ కేంద్ర ప్రభుత్వం ఒక పథకం ఆలోచించుతోంది. ఇంకేగాక చేనేతగురించి ప్రచారం చేయడానికి ప్రతి సంవత్సరం ఒకవారం జరుపుతున్నారు. నిరుద్యోగులైన చేనేత పని వారలదుస్థితిని గురించికూడా ప్రభుత్వం ఆలోచించుతోంది."

ప్రగడ కోటయ్యగారి ప్రశ్నకు జవాబు చెబుతూ మంత్రి సంజీవయ్యగారు, 1952 - 53 లో చేనేత సహకార సంఘాలకు రు. 3216000 నష్టం వచ్చినదని తెలియజేశారు. అంతకు పూర్వపు సంవత్సర నష్టం రు1202628 లని వెల్లడించారు.

ఈ సహకార సంఘాల సంబంధి 1952 - 53 లో ఆడిట్ జేసినందుకు వసూలు చేసిన రుసుం రు 28186 లని ఆ క్రితం సంవత్సరం రు 19031 లని తెలియజేశారు.

మరికొన్ని ఉప ప్రశ్నలకు సమాధానం చెబుతూ చేనేత సహకార సంఘాల రిజిస్ట్రార్ నుండి రిపోర్టు వచ్చాక ఆడిటు రుసుమును రద్దుచేసే విషయం ఆలోచించుతామన్నారు. ఉమ్మడి రాష్ట్ర రిజిస్ట్రార్ ఒక నివేదిక పంపాడనీ, కాని మరొక నివేదిక పంపలేదనీ తాము కోరామనీ మంత్రి వర్యులు తెలియజేశారు.

చేనేత వృత్తిపై ప్రత్యక్షమున్నవారికి అస్తిపన్ను, ఇంటిపన్ను, వృత్తిపన్ను ఈ సంవత్సరం వసూలు చేయకలదని స్థానిక సంస్థలకు తాము సలహా ఇచ్చినట్లు స్థానిక సంస్థల మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు తెలియజేశారు.

ఇండియా తపాలా శాఖవారి క్రూడాయిల్‌ను త్వరలోనే ఉత్పత్తి చేసుకోగలదని మంత్రి కె. సి. రెడ్డిగారు తెలియజేశారు.

మధ్యవర్తుల మహాత్కార్యం!

మంత్రిగా లచ్చన్నగారి ఉదంతంపై అసెంబ్లీలో వెల్లడి

కర్నూలు, జనవరి 6

నేటి వుదయం శాసనసభలో శ్రీ లచ్చన్నగారు ప్రకటన చేస్తూ, ముఖ్యమంత్రి ప్రకాశంగారు, తనను మంత్రివర్గంలో చేరమని ఆహ్వానిస్తూ, వార్తా హరుని పంపారన్నారు.

ముఖ్యమంత్రి ప్రకాశంగారు జవాబిస్తూ "నేను ఎవరినీ పంపలేదు" అని బల్లగుద్ది చెప్పారు! మధ్యవర్తులయిన పెద్ద మనుష్యులను పిలిపించవచ్చు (అనంతశయనం మొదలయినవారు) అని కూడా అన్నారు.

ఇదంతా చూస్తే అసలు సంగతేమిటి ? ఇదంతా మధ్యవర్తులు చేసిన మహాత్కార్యమా ? అని సందేహం కలుగుతుంది. - అని అభిజ్ఞులంటున్నారు.

అంటే ప్రకాశంగారు పిలిచారని లచ్చన్నగారికి, లచ్చన్నగారు వస్తున్నారని ప్రకాశంగారికి యీ మధ్యవర్తులు చెప్పి వుండాలన్నమాట ! ఏది ఏమైనా ప్రకాశం గారన్నట్లు "ట్రిబ్యునల్‌ను" నియమిస్తేనేగాని విషయము బోధపడదు ! (వి. వి)

మంత్రివర్గానికి దినదినగండం

★

రాజధాని సమస్యపై ప్రభుత్వాన్ని ఓడించేందుకు కమ్యూనిస్టు, లోక్, ప్ర.సో. పార్టీల దృఢసంకల్పం

కాంగ్రెసు తిరుగుబాటుదార్లు, ప్రగడ, నడింపల్లి, బొజ్జా అప్పలస్వామి వోట్లపై సమస్య నిర్ణయం

["విశాలాంధ్ర" విలేఖరి]

కర్నూలు, జనవరి 6

రెవెన్యూ పద్దుపై రెండు ఓట్ల తేడాతో మాత్రమే ఆంధ్ర మంత్రివర్గం నేడు గెలుపొందడం మూలంగా పాలకవర్గ పార్టీలో కంగారు మరింత ఎక్కువైంది. మంత్రివర్గ పరిస్థితి ప్రమాదకరంగా పరిణమించినట్లు ఇక్కడ రాజకీయ వర్గాల్లో వ్యాఖ్యానిస్తున్నారు.

రెవెన్యూ పద్దుపై గెలుపొందినందుకు పాలకవర్గ పార్టీకి చెందినవారు సంతోషపడటానికి బదులు మంత్రివర్గం పడిపోతుందని చాల భయపడుతున్నారు. శాసనసభా సమావేశం ముగిసిన వెంటనే కాంగ్రెసు మంత్రులంతా శాసనసభ్యులు హాస్టల్‌కు పరుగెత్తారు. ప్రతి ఒక్కరికి పల్లె సభ్యులు కలుసుకొన్నారు ప్రతిమాటడం, బెదరించడం, అభయమూపెట్టడం - ఎక్కడ ఏది అవసరమయితే అక్కడా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈరోజు వచ్చిన రెండు వోట్ల మెజారిటీకూడా ప్రమాదంలో ప్రభుత్వాన్ని పడ్రమంగా విమర్శించి ఆ వరణలో ముప్పుతిప్పలపడ్డ బలపరచిన కొందరు సభ్యులు మాటలంగానే వచ్చింది. వ్యవసాయదారీ వర్గానికి తాను ప్రతిజ్ఞను చెప్పమంటూ సాధారణ చర్చలో బంజరు భూమి సమస్యపై ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించిన బొజ్జా అప్పలస్వామిగారు ప్రభుత్వంతో కొంత బేరాలు. అలాగే మాడి ప్రతిపక్షం అని చెప్పబోతే ప్రగడ వోటుపై ఆధారపడి వుంటుంటే ఇక్కడ అభిజ్ఞవర్గాలలో అనుకుంటున్నారు. రాజధాని సమస్య ఆంధ్ర ప్రజల అభిమతానికి అనుగుణ్యంగా పరిష్కారం కావడం ముఖ్యంగా ఈ సారి వారిపైనే ఆధారపడి వుంది. ప్రజల తమపై వుంచిన విశ్వాసాన్ని వీరు సఫలం చేస్తారా? లేక ద్రోహానికే తలబడతారా? అని నేడు యావత్తు ఆంధ్రజాతి తీరిని జాగ్రత్తగా పరిశీలించుతోంది.

ప్రధాన ప్రతిపక్షాలుగా వున్న కమ్యూనిస్టు, లోక్, ప్రజాసోషలిస్టు పార్టీలు మాత్రం ప్రభుత్వాన్ని ఓడించేందుకు దృఢసంకల్పంతో ఉన్నాయి.

ఏ సమయంలో ఏమి జరుగుతుందో అని పాలకవర్గపార్టీ కంగారుతో కాలం గడుపుతోంది.

రావల్పిండి జైలునుండి గఫార్‌ఖాన్ విడుదల

రాత్రికి మాత్రం జైలులోనే కాలక్షేపం

కరాచీ, జనవరి 8

ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ నేటి సాయంత్రం రావల్పిండి సెంట్రల్ జైలు నుండి విడుదల అయ్యారు. అయితే ఇవాళ రాత్రికి ఆయన జైలు ఆవరణలో ఉంటారట. కొద్దిగా ఆనారోగ్యంగా వున్నందున గఫార్ ఖాన్ అక్కడ ఉంటారని కోరారు.

పాకిస్తాన్ ప్రభుత్వం నిర్బంధంలోనుండి గఫార్‌ఖాన్ విడిచిపెడ్తారని సంజాయితీలో వుటారు.

స్కూలు ఫైనల్ విద్యార్థుల పరీక్ష రుసుము చెల్లించే గడువు

★

పెంచాలని విద్యార్థి ఫెడరేషన్ విజ్ఞప్తి

భీమవరం, జనవరి 6

డిటెన్షన్ విధానం రద్దుచేసినట్లు తెలిసినప్పటికి కొన్ని హైస్కూళ్ళలో స్కూలుఫైనలు విద్యార్థులను డిటెన్ చేస్తున్నారు. పరీక్ష రుసుము గడువు ముగిసిందని వారి దగ్గరనుండి రుసుములు తీసుకోనిరాకరిస్తున్నారు. అందుచే ప్రభుత్వం వెంటనే ఈ గడువు పెంచుతూ అందుకు స్కూలుఫైనల్ విద్యార్థుల దగ్గరనుండి పరీక్ష రుసుము తీసుకోవటట్లు చేయాలని రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు వీరాస్వామి రాజాగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

పరీక్ష రుసుము గడువు జనవరి 5 న తేదీతో ముగిసింది. పాలకొల్లులో 33 గురును, జిన్నూరులో 13 గురును, యిలాగే యితర హైస్కూళ్ళలోను విద్యార్థులు డిటెన్ చేయబడ్డారు.

విద్యాశాఖా మంత్రి ప్రకటనను చూసి, అయా హెడ్‌మాస్టర్లకి యీ విషయం చెప్పి డిటెన్ చేయబడ్డ విద్యార్థులు దగ్గర పరీక్ష ఫీజు తీసుకోవాలని వారు అడుగగానే కాలం నిరాకరించారు. పైపెచ్చు మంచి పత్రికా వార్తలపై విశ్వాసం లేదు. ప్రభుత్వం మంచి మనసుతో చర్యకుపూనాలని అన్నారు.

మంత్రిగారు ప్రభుత్వం పబ్లిక్ పరీక్ష రుసుము గడువు జనవరి 22 వ తేదీ వరకు పెంచుతుని కోరుతున్నాను.

హైద్రాబాద్ అసెంబ్లీలో కౌల్దారీ బిల్లు ఆమోదం

ప్రతిపక్షాల ప్రతిఘటనను త్రోసిపుచ్చిన కాంగ్రెసుప్రభుత్వపు విరంకుశ చర్య

హైద్రాబాద్, జనవరి 7

హైద్రాబాద్ కౌలుదారీ సవరణ బిల్లు నేడు శాసన సభలో మూడవసారి చర్చ పూర్తి అయి ఆమోదం పొందింది. ప్రతిపక్షాలు, హైద్రాబాద్ రైతుసంఘాలు, తెచ్చిన సవరణలన్నింటినీ కాంగ్రెసు ప్రభుత్వం తన వోటింగ్ బలంతో త్రోసిపుచ్చి బిల్లును నెగ్గించుకొంది.

కాంగ్రెసులో సదరుల తగాదాతో కొందరు అధికార పక్షాన్నుంచి ప్రతిపక్షంవారు కాకుండా ఈ కౌలుదారీ బిల్లును అడ్డుపెట్టుకొని కొత్త కాలనాటకం ఆడారు. దానిని భూస్వాములు తప్పపరిచే బిల్లు అని పరిహసించారు. కాని చివరకు ఆ బిల్లుకే వారు చేతులెత్తి దానిని ఆమోదించారు.

కాంగ్రెసు పక్షీయులు కూడా ఎంతో విముఖతతో గురియయిన కొన్ని క్లాజులకు ప్రతిపక్షంవారు,ఇతరులు ఇచ్చిన అభివృద్ధియోచనను త్రోసిపుచ్చి, కేవలం పార్టీశిక్షణ చూపి వోటు వేయించుకోడాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాల వారు శాసనసభనుంచి వెళుతూ వాకౌట్ చేశారు.

అయినా బిల్లు వ్యవహరించి. (వి. వి.)

రాజధాని సమస్య చర్చకు రాకుండా కుతంత్రాలు

ఇది గతసమావేశభాగమేనని ప్రకాశంపాకు

కర్నూలు, జనవరి 7

రాజధాని సమస్య అసలు ఈశాసనసభ సమావేశంలో చర్చించడానికే వీలులేదని, ఇది గత సమావేశ అంతర్భాగమేనని ముఖ్యమంత్రి ప్రకాశంగారు నేడు ఆంధ్రశాసనసభలో అభ్యంతరాలు లేవదీశారు. కాగా అసలు సమస్య రేపు చర్చకు వస్తుంది కాబట్టి ఆవిషయాన్ని రేపే తేల్చుకోవచ్చునని స్పీకరు ప్రకటించారు.

నేటి మధ్యాహ్నం శాసనసభ సమావేశం కాగానే మంత్రుల జీతాలు రాజధానినిర్వహణకు 17 లక్షల 67 వేల 800 వద్దును సభవారి ఆమోదానికి ముఖ్యమంత్రి ప్రతిపాదించారు.

ఈ పద్దుకు కూడా రాజధాని సమస్య చుట్టుకోవాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు కోత తీర్మానాన్ని ఇచ్చారు.

దానిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ సమావేశం గత సమావేశ భాగమే కాని ప్రత్యేక సమావేశం కాదని, అందుకని ఒకే సమావేశంలో ఒక విషయాన్ని రెండుసార్లు చర్చించరాదు కాబట్టి రాజధాని సమస్య ఇప్పుడు చర్చించరాదు అభ్యంతరపెట్టారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గౌతు లచ్చన్నగారలు ముఖ్యమంత్రి అభ్యంతరాన్ని ప్రతిఘటించారు. అన్ని కోత తీర్మానాలను అనుమతించినట్లు నిన్న స్పీకరు సభవారికి ఇచ్చిన హామీని వారు ప్రస్తావించారు. ముఖ్యమంత్రి అభ్యంతరాన్ని తిరస్కరించవలసి దిగారు.

అంతట స్పీకరు కలుగ చేసుకొని రేపు భవన నిర్మాణాల పద్దు ఎలాగూ చర్చకు వస్తుంది కాబట్టి ఈ సమయాన్ని రూలింగు రేపు ఇవ్వగలనని చెప్పారు. ఈ రోజు సభ్యులు తమ కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగించాలని అన్నారు.

(వి. వి.)

1954 జనవరి 8 శుక్రవారం
విజయ సంవత్సర
పుష్య శుద్ధ
చవితి తె. 3-23
దనిష్ట సా. 5-0

విశాలాంధ్ర

8-1 54 శుక్రవారం

రివెన్యూ పద్దుపై వోటింగు

ఆంధ్ర శాసనసభలో రెవెన్యూ పద్దుకు ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన కోత తీర్మానంపై పలువురు సభ్యులు ఉపన్యసించిన ధోరణి చూస్తే, భూసమస్యపై ప్రభుత్వ విధానం ఎంత ప్రజాకంటకంగా తయారయిందో బోధపడుతుంది.

కొందరు కాంగ్రెసుసభ్యులు, ప్రజాసోషలిస్టులుకూడ ప్రభుత్వ విధానాన్ని విమర్శించవలసి వచ్చిందంటే, ఆంధ్ర మంత్రివర్గపు ప్రజావ్యతిరేక వంధాన్ని ఎంత నిరసనకు గురియయిందో తెలుసుకోవచ్చు.

కేవలం రెండు వోట్ల మెజారిటీతో మంత్రివర్గం బ్రతికిబయట పడిందంటేఅదిఅవలంబించే ప్రజావ్యతిరేక విధానం ఎంత కోత పుట్టించిందో తెలుసుకోవచ్చు.

బంజరు భూముల సాగు విషయంలో మంత్రివర్గం భూస్వాములపక్షం అవలంబించి పేద రైతులకు వ్యవసాయ కూలీలకు అన్యాయం చేస్తోందని కమ్యూనిస్టు సభ్యులు ఉదాహరణలతో సహా రుజువు చేశారు. జమీందారీ రద్దు చట్టం అమల్లోకి వచ్చినప్పటికీ రైతుల స్థితి బాగుపడ్డం మాట అటుంచి మరింత అధ్వాన్నంగా తయారయిందని స్పష్టంచేశారు. లోక్ పార్టీ సభ్యులు కౌలుదార్లను భూములనుంచి తొలగించే పద్ధతి అరికట్టాలని హెచ్చరించారు. అనేకమంది సభ్యులు వెంటనే కౌలుదారీ చట్టాన్ని ప్రవేశపెట్టాలనీ, వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలను గ్యారంటీ చేయాలనీ, పేద రైతుల్ని పన్నుల భారంనుంచి విముక్తి చేయాలనీ, రుణ బాధ తగ్గించడానికి మారటోరియం ప్రకటించాలనీ, రివెన్యూశాఖలోని లంచగొండితనాన్ని నిర్మూలించాలనీ- ఇంకా యెన్నో సూచనలు చేశారు.

కాని మంత్రివర్గం శాసనసభ్యుల విమర్శనలనుగాని, సూచనలనుగాని ఖాతరు చేయలేదు. చర్చకు జవాబిస్తూ రివెన్యూమంత్రి చెప్పినమాటలు ఆంధ్ర ప్రజలకు ఎంతమాత్రం సంతృప్తిని కలిగించవు. ప్రజాక్షేమాన్ని కోరమే తాము అధికారంలో ఉన్నామని ఆంధ్ర మంత్రులు చెప్పేమాటలు ఎంత బూటకమైనవో ఈ చర్చ రుజువు చేసింది.

రెండు వోట్ల మెజారిటీతో తమ ప్రతిపాదనలు నెగ్గినందుకు మంత్రివర్గంలో ఉత్సాహం ఏమీ లేదనీ, ఏ నిమిషాన ఏమి జరుగుతుందో చెప్పలేం పరిస్థితి ఏర్పడిందనీ మావిలేఖరి వ్రాస్తున్నాడు. మంత్రులంతా శాసనసభ్యులచుట్టూ తిరగవలసిన గతి పట్టిందంటే, ఈ మంత్రివర్గం ఇంకా ఎన్నాళ్ళు బ్రతకగలదో సులభంగానే తెలుసుకోవచ్చు.

వోటింగు సమయంలో గైర్ హాజరైన సభ్యులకు ఈ సందర్భంలో ఒక విజ్ఞప్తి చేయదలచుకున్నాం. ప్రజల నిత్యజీవితానికి సంబంధించిన సమస్యలపై శిష్టస్థానవిధాన మవలంబించడం శ్రేయస్కరంకాదు. ప్రభుత్వ మవలంబించే ప్రతి ప్రజావ్యతిరేక విధానాన్ని ధైర్యంతో వ్యతిరేకించడం ప్రజా ప్రతినిధు లందరి ధర్మం. రివెన్యూ గ్రాంటుపై జరిగిన వోటింగులో వారట్టి ధైర్యాన్ని ప్రదర్శించియుంటే, ఆ రెండు వోట్ల మెజారిటీకూడ ప్రభుత్వానికి వచ్చేది కాదు. మిగతా కోత తీర్మానాలమీద నైనా వారు ప్రతిపక్షంతో కలిసి వోటుచేస్తారని ఆశిస్తున్నాం.

ఈ సందర్భంలో, కాంగ్రెసు ప్రభుత్వాన్ని పడగొట్టడం అంటే గవర్నరుపాలన ప్రవేశపెట్టడమేనని ప్రతిపక్షమీద కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. దీనికి మా జవాబు ఒక్కటే: నేడు రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నిర్వహించగల శక్తిని కాంగ్రెసుగుత్తకి తీసుకోలేదు. కాంగ్రెసు దుష్టప్రభుత్వాన్ని తొలగించి పరిపాలనాధికారం వహించగల శక్తి ప్రజాతంత్ర శక్తులకు ఉంది. కాబట్టి పోతేపోనీ అసెంబ్లీనే రద్దుపరుస్తామని ప్రజాతంత్ర వ్యతిరేక ధోరణిని ప్రజలంతా వ్యతిరేకిస్తారు. అందుచేత, మిగతా కోత తీర్మానాలమీద జరిగే వోటింగులో మంత్రివర్గం ఓడిపోతే, అందుకుబాధ్యత పూర్తిగ మంత్రివర్గానిదేనని స్పష్టంచేయదలచుకొన్నాం.

పాకిస్తాన్ ఇండియాల మధ్య సత్సంబంధాలు

సైనిక ఒడంబడికలకన్న జలీయం కాగలవు అని శ్రీ కుంజ్రూ

హైద్రాబాద్, జనవరి 5

ప్రముఖ వ్యవహారాల (ఇండియా) సంఘాధ్యక్షులు శ్రీ హృదయనాథ కుంజ్రూ ఎమ్ పి. ఆ సంస్థకు హైద్రాబాద్ శాఖవారిచేత ఉపన్యసిస్తూ పాక్-అమెరికన్ సైనిక సహకారం ఇండియాకే గాక అంతర్జాతీయ పరిస్థితులకు కూడా విఘాతకరమైనదే అన్నారు.

వారు ఈ విధంగా ప్రకటించారు:

"ఆ రెండు దేశాలు తమ యిష్టం వచ్చినట్లువ్యవహరించే అధికారంలేదని ఎవ్వరూ అనరు

"పాకిస్తాన్ సైన్యబలాన్ని పెంచుకొంటే, ఇండియాకూడా అటువంటి ఆయుధాలే కలుపడం సహజం. ఈ పోటాపోటీ ఆయుధాల పెంపుదలలో ఉభయ దేశాలూ నష్టపడతాయి.

"భారతదేశపు విభజన తలన దాని భౌగోళిక ప్రాధాన్యత తొలగదు. ఆ రెండు దేశాలూ తమ రక్షణ విషయంలో ఏకపక్షంగా పనిచేయవలసి వచ్చిందంటే, ఆంధ్ర మంత్రివర్గపు ప్రజావ్యతిరేక వంధాన్ని ఎంత నిరసనకు గురియయిందో తెలుసుకోవచ్చు.

"సైన్యాలకన్నా ప్రజల సద్భావనలే మైనదని మనకు చరిత్ర చెబుతూంది. ఇండియా - పాకిస్తాన్ రెండూ ఒకటియై ఒకరు సద్భావం పెంపొందించుకోవడం పుళకయుల క్షేమాలకూ అవసరం.

గాంధీ జ్ఞానమందిర్

ప్రధాని నెహ్రూచే ప్రారంభోత్సవం

వార్ధా; జనవరి 5

మహాత్మా గాంధీ సిద్ధాంతాలకు కట్టుబడిన శక్తి అభివృద్ధి పొందగలదని, మాతృదేశానికి, ప్రపంచానికి సేవ చేయగలదని విశ్వాసం తనకు బలపడుతున్నదని పేర్కొన్న గాంధీ జ్ఞానమందిర్‌కు ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ నెహ్రూ తెలియజేశారు.

గాంధీజీ సిద్ధాంతాల అధ్యయనకేంద్రంగా వినియోగపడటానికి నిర్మించబడిన ఈ మందిర్ లక్షా 20 వేల రూపాయల ఖర్చుతో నిర్మించబడింది

రివెన్యూ పద్దుపై చర్చలో శాసనసభ్యుల విమర్శ

ప్రతిపక్షసభ్యుల కోతతీర్మానంపై ఆంధ్ర శాసనసభలో ప్రసంగాలు

("విశాలాంధ్ర" విలేఖరి)

కర్నూలు, జనవరి 6

ఆంధ్రశాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రివెన్యూ గ్రాంటు ప్రతిపాదనలపై ప్రతిపక్షసభ్యుల కోత తీర్మానాన్ని బలపరుస్తూ పలువురు శాసనసభ్యులు ఉపన్యసించారు.

నేటి మధ్యాహ్నం ఆంధ్ర శాసనసభ సమావేశమైనపుడు రెవిన్యూ గ్రాంటుకు శ్రీ చండ్ర రాజేశ్వరరావు గారు ప్రతిపాదించిన కోత తీర్మానంపై చర్చ ప్రారంభమైంది.

మొదట శ్రీ కోడుగంటి గోవిందదాసుగారు కోత తీర్మానాన్ని బలపరుస్తూ, ప్రసంగించారు. (వారి ఉపన్యాసం నిన్నటి సంచికలో ఇచ్చాం)

తరువాత కాంగ్రెసు సభ్యుడు శ్రీ కుందర్గుల దర్శనరావు ప్రసంగించుతూ యిలా అన్నారు:

శ్రీ సుదర్శనవర్మ (కాంగ్రెసు)

మొత్తం సంస్థానం (బ్రాడ్యోట్ వగరం)లో 938 గ్రామాలున్నాయి. వీటన్నిటికీ 21 వాపులు మాత్రమే వున్నాయి. ఇవన్నీ రైతులు త్రవ్వవున్నారు. వస్తాదేళల్లో కూడా పుడు హామీచబడ్డాయి.

కాని సర్వే అధికారులు యీబావులన్నీ తవ్వకూడదని చెబుతున్నారు ఇది అన్యాయం. జమీందారీ విధానం రద్దు చేసినా, సిటీలోపల పేదలో భూమి చేసుకున్నారు ఒక కర్తయిస్తి మరోచోట్లో తీసుకునే విధానం విడనాడాలి

శ్రీ పుండరీకాక్షధారి (లోక్)

నేను కోతతీర్మానాన్ని బలపరుస్తున్నాను.

ప్రభుత్వం 1949 లో జమీందారీ రద్దు చట్టం క్రింద ఎస్టేటు తీసుకోవడం ప్రారంభించింది

జమీందారీలలో పెద్ద అక్రమాలు జరుగుతూ వుండేవి. కౌలు చట్టాల పద్ధతి రద్దు చట్టం తర్వాత యిది అరికట్టడానికి ప్రభుత్వం ఎల్లా టివర్యతీసుకొన్నదో? అని ప్రశ్నిస్తున్నాను.

గ్రామాధికారులు డిమాండు నోటీసులు అందజేయకుండానే, రైతులఆస్తులను బస్ దేస్తున్నారు. ఇది నిరాటంకంగా సాగిపోతోంది.

కౌలుదారీ చట్టం తెస్తానని ఆర్థిక శాఖామంత్రి ఇటీవల చెప్పారు. అలాగే మద్రాసు శాసనసభలో తంజావూరు చట్టం చర్చ సందర్భంలో కూడా అదేమాట అదే విధానం అవలంబిస్తారా.

కాని నేటివరకు ఆ శాసనం చేసే సూచన కూడా కనబడ్డం లేదు.

శ్రీ కె. వి. వేమారెడ్డి (కాంగ్రెసు)

కోత తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, నేను కొన్ని సూచనలు చేయదలచాను.

ఆంధ్ర ప్రభుత్వం ఏర్పడి 8 నెలలయింది. భూమి విధానంలో గొప్ప మార్పులు రావాలని ప్రజలు కోరుతున్నారు.

మన ప్రస్తుత భూ విధానం బ్రిటిష్ వారు ప్రవేశపెట్టినది. భూ సమస్య పరిష్కారంకోసం శాసనంలో సమూలమార్పు కమిటీయని, సుబ్రహ్మణ్యం కమిటీయని అనేక కమిటీలు వచ్చాయి. కాని ఏవీ అమలు జరగడంలేదు.

నేడు భూస్వాములు కూలీ రైతులు సమస్థితగాయిదాలు పెట్టిపోతున్నాయి వ్యవసాయ కూలీపరిస్థితి అధ్వాన్నంగా వుంది వారికి భూమిలేదు లక్షల ఎకరాల బంజరు వున్నది. ఇదంతా వారికి పంచి. వ్యవసాయానికి అప్పులు యివ్వాలి ఎంత త్వరలో భూ సంస్కరణలు తెస్తే అంత మంచిది.

రాయలసీమలో రైతుల నుండి తగ్గాపీ అప్పుల వసూళ్ళు నిలుపుదల చేయాలి.

శ్రీకొల్లా వెంకయ్య (కమ్యూ.)

బంజరు భూముల పరిష్కారం ఒక సంవత్సరంలోగా పట్టరచ్చునని మంత్రిగారు చెప్పారు. రెవిన్యూబోర్డు పరిశీలనలో వుందని కూడా వారు సెలవిచ్చారు.

కాని మద్రాసు అసెంబ్లీలోనే ఇది చర్చకు వచ్చిందనేది తెలుసు.

ఆంధ్రలో 85 లక్షల ఎకరాల బంజరు వున్నది లక్షా 69 వేల ఎకరాల పోరంబోకులే వున్నాయి.

1938 లోనే ప్రకాశంగారు ఏర్పాటు చేసారని మంత్రిగారన్నారు.

కాని పాపట్ల రాజు గారి హయాంలో ద్రాక్షారం చంద్రవరాలిలో అయన 800 ఆక్రమించారు. వారదానికేతగాని 170 ఎకరాలు యిచ్చారు.

పడ్డమూడి కోటయ్యలనే పెద్ద మనిషి తన కుటుంబం వారి పండగ సభ్యులుగా చేర్చి, కొంతభూమి స్వాధీనం చేసారు

మరి కొందరు రజకసంఘాలు అంటూ పెట్టి, అధికారుల సానుచేస్తున్న పేదలకు పోటీగా తగాదాలు రేచ్చగొట్టుతున్నారు. అమాయకులను అరెస్టుచేస్తున్నారు 8 మంది పిల్లలతో సహా అరెస్టుచేశారనే కర్తమానం వచ్చింది. (రొంపేరు భూముల తగాదా)

మహాన్ విషయం పేదలు సాగుచేసుకొంటున్న భూములను మార్కెటు విలువ చెల్లించి తీసుకోవచ్చునండం అభూమి భూస్వాములకుకట్టబెట్టడం గాదా?

అందుచేత ప్రభుత్వం భూస్వాములకు అనుకూలమైన విధానాన్ని అవలంబిస్తోంది. కాబట్టి కోతతీర్మానాన్ని బలపరచవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ యం. వెంకటసుబ్బారెడ్డి (పి. యస్. పి.)

భూస్వాములు ప్రవేశపెట్టిన దే ఆర్థికాభివృద్ధి సాధ్యమనే వాదం అర్థరహితం. భూసంస్కరణలు ప్రవేశపెట్టకపోవడం కాంగ్రెసు అధికారంలోకి వచ్చాక ఏమీ చేయకపోవడం శోచనీయం

వ్యవసాయంపై మాత్రమే ఆధారపడి జీవించేవారికి భూమి పంచితే, 5 గురున్న కుటుంబానికి 12½ ఎకరాల చొప్పున కావాలి.

వ్యవసాయకూలీలకు సంవత్సరంలో 3 నెలలు మాత్రమే పూర్తి పని వుంటోంది అందుచేత ప్రభుత్వం వెంటనే భూసంస్కరణలు ప్రవేశపెట్టాలి.

శ్రీ లచ్చన్న (లోక్)

శాసనం చేయాలంటే చిక్కులున్నాయని అంగీకరిస్తాను. కాని ప్రభుత్వం ఏమి శ్రద్ధ తీసుకొంటుందనే దానిపై ప్రజలకు అపోహలున్నాయి

వ్యవసాయ పనులకు కనీస ధరను వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు నిర్ణయించాలి. ఈ పరిశీలన ఈ సమస్యపై ఒక కమిటీని వేసి పరిశీలించి సాగుచేస్తే

ప్రస్తుతం అనేకచోట్ల కౌలుదార్లు తొలగిపోతున్నారు. వెంటనే ఎలాంటిశాస్త్రంలేకుండా, తొలగింపును నిషేధిస్తూ అత్యవసర చట్టం తేవాలి ప్రతిపక్షంకూడా దానిని బలపరుస్తుంది

గంటకూడా చట్టపు అమలుకు అడ్డుపడదు.

ఎస్టేట్ల రద్దుచట్టం 8-6 యీనాటికి అమలు జరిగిపడనే విషయం అలాగే వుండిపోయింది. ఏడు ఎస్టేట్ అనే విషయంపై రకరకాల నిర్వచనాలు వస్తున్నాయి. అందుచేత ఎస్టేటును నిర్వచిస్తూ, వెంటనే బిల్లు తేవాలి.

రెండకరంటం విషయం: రైతులు గనుపెట్టి నీరు నిల్వచేసి, ఏకోపిధంగా రెండకరంటం తేలుకుంటుంటే దాన్ని అపరాధం శిక్షిస్తున్నారు. యిది అసందర్భం. దీనిని వెంటనే విడనాడకపోతే ప్రజలు ప్రతిఘటించడం తథ్యం మాబోటివాళ్ళు కూడా ప్రజలను బలపరచితీరవలసిందే.

శిస్తు భూములు భూమిలు సమస్య పరిశీలనకు కమిటీ వేసి సాగుదార్లయిన రైతులకు మేలు చేకూర్చాలి

శ్రీ పి. నరసింహారెడ్డి (కమ్యూనిస్టు)

ఈ బడ్జెటులో కాగడాపెట్టి గాలించినా రైతుల్ని బాగుపరచే అంశాలేవీ లేవు. ఖచ్చితంగా చెప్పాలంటే తుప్పట్టిన యంత్రాలు విధానమో, శాలదోమపట్టిన బ్రిటిషు విధానం మారిగా నోయింది.

కడప జిల్లాలో 2 వేలకుపైగా అస్సామీ కేసులు (బంజరు భూములవి) ఉన్నాయి. వాటిని పరిష్కరించాలంటే రనిముషాలు చాలు.

కొన్ని చోట్ల మెరకలు సాగులోకి తెస్తే చిన్న రైతులు, కూలీలు బాగుపడటానికి ఆహార సమస్య పరిష్కారం కావటానికి తోడ్పడుతుంది.

పేదప్రజలకు భూములు పంచటం లేదు. అభివృద్ధి కరమైన పన్నుల విధానం లేనందుకుబట్టి 1.ఎకరం, 25 పెట్టుబడున్న రైతుకూడా పన్నులు చెల్లించలేకపోతున్నారు.

స్వల్ప ఖర్చుతో వేల ఎకరాలు సాగుకు తెచ్చే అవకాశాలున్నాయి మా శాలూకాలో 100 చెరువు లున్నాయి. వాటిని మరమత్తుచేస్తే వేల ఎకరాలు సాగుకువస్తాయి.

వ్యాపార పంటలు, పుల్లిగడ్డలు వగైరా మా శాలూకాలో పండిస్తారు 1 టన్ను పుల్లిగడ్డల పర్మిటుకు రు 20/- లు మధ్యవర్తులు కిస్తున్నారు. కర్నూలులో అలాంటివారు చాలమంది తిరుగుతున్నారు అలాంటి మధ్యవర్తుల విధానాన్ని తొలగించితే కొన్ని లక్షల రూపాయలు రైతులకు దక్కగలవు.

మా జిల్లాలో 200 యిసాం గ్రామాలున్నాయి. మునగంపేటకంటే గ్రామాలలో ఏ చట్టాలూ వర్తించవు. కనీసం శిస్తు తగ్గించుచట్టం కూడా వర్తించదు. దానివల్ల రైతులకు అనేక చిక్కులు ఏర్పడుతున్నాయి.

రెవెన్యూశాఖలోలంచగొండితనం విపరీతంగా వుంది. దీన్ని తొలగించటానికి ప్రభుత్వం చర్యఏమీ తీసుకోలేదు.

గ్రామాల్లో కరణాలు పెట్టేఇబ్బందుల్లో అమాయక రైతాంగం చాలాకష్టాలకు గురవుతున్నారు తుప్పట్టిన ఈ బ్రిటిషు విధానాన్ని గద్దలుచేసి సరికొత్త విధానాన్ని ప్రవేశపెట్ట వలసిందని కోరుచున్నాను

శ్రీ ఖండవల్లి కృష్ణారావు (స్వతంత్ర)

రెవిన్యూ డిపార్టుమెంటులో జరగుతున్న అవకతవకలను సుదీర్ఘంగా వివరిస్తూ శ్రీ ఖండవల్లి కృష్ణారావుగారు ఇలా అన్నారు.

బ్రిటిషు ప్రభుత్వం హయాంనుండి కూడా రెవిన్యూ డిపార్టుమెంటు వ్యవహారాలు అతిగోప్యంగా ఉంచబడుతున్నవి. అందులో జరగుతున్న కుళ్ళు, మోసాన్ని దాచిపెట్టటానికి ప్రభుత్వం ఎంతో ప్రయత్నం చేస్తున్నది.

నెల్లూరుజిల్లాలో చెరువులోతట్టు భూములను సాగుచేసుకుంటున్న వ్యవసాయ కూలీలను అక్కడనుండి తొలగించుటకు గాను, స్థానిక భూస్వాములు ఒక కుట్ర పన్నారు. F. T. L. అనే లెక్కను తమ కనుకూలంగా పెంచి, ఆ భూములను ఖాళీ చేయించవలెనని రెవిన్యూ అధికారులు చెప్పి కొరికారు. అందుకు ఆ అధికారులు లొంగిపోయినారు.

బంజరు భూములన్నీ అధికోత్పత్తి క్రింద భూస్వాములే ఆక్రమించుకుంటున్నారు. నవాబులు, రాజులు దానధర్మాలు చేసినట్లు జిల్లా కలెక్టర్లు బంజరుభూములను పెద్ద భూస్వాములకు, తమ క్రింది ఉద్యోగులకు ఇచ్చి వేస్తున్నారు. మాజీ రెవిన్యూ మంత్రి శ్రీ వెంకట్రావుగారు ఈ విషయాన్ని స్వయంగా అంగీకరించారు.

అంతేకాదు. పెద్ద భూస్వాములు సాగుచేసుకునే బంజర్లు విస్తారంగా హెచ్చివస్తున్నాయి. వారిమీద పెద్దాళ్ళు తగినంతగా విధించటంలేదు. ఈ విధంగా కలెక్టర్లు, ప్రభుత్వాదాయాన్ని సైతం కుంటుపడుతున్నారు



రొంపేరు భూముల తగాదా సందర్భంలో ఇటీవల అరెస్టుచేయబడిన నర్సాయపాలెం స్త్రీలు - బిడ్డలు

తన రాజీనామా కారణాలపై ఆంధ్ర శాసనసభలో లచ్చన్నగారి ప్రకటన

తానెవరినీ రాయబారం పంపలేదని ప్రకాశం పంతులుగారి జవాబు

కర్నూలు, జనవరి 6

నేడు ఆంధ్ర శాసనసభలో శ్రీ గౌతు లచ్చన్నగారు మంత్రివర్గంనుండి తాము రాజీనామా చేయడానికి గల కారణాలను వివరిస్తూ ఒక ప్రకటన చేశారు. ఈ ప్రకటనకు ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారూ ప్రత్యుత్తరమిచ్చారు.

రాజధాని వివాదం రాయలసీమ సమస్యలు ప్రజల ముఖ్య విభేదాలకు తావిచ్చేటట్లు, కలిగి మించి పరుగుకు లచ్చన్నగారు తమ విచారాన్ని వెలిబుచ్చారు. కొంతమంది స్వార్థపరులు చేస్తున్న విష ప్రచారాన్ని ఆయన తీవ్రంగా నిరసించారు ఇలాంటి ప్రచారం శాసనసభ్యులలో వున్న ఆంధ్రరాష్ట్రానికి ఎంతో అనిష్టదాయకం అనిపించుకున్నారు.

రాజధాని రగడ అంతా సమస్యలు జిల్లాల కక్షుచారి మధ్య, రాయలసీమ రెడ్లమధ్యవున్న వివాదంగా కొంతమంది స్వార్థపరులు చిత్రిస్తున్నారని, ఈ రెండు ప్రాంతాలలోనూ కక్షువారూ, రెడ్లూ తన మరొకరెవరూ లేరా? అని శ్రీ లచ్చన్నగారు ప్రశ్నించారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది ఈ రెండు కులాలవారితోనమేనా అని అడిగారు

అయనింకా ఇలా అన్నారు:

అసలు రాష్ట్రం ఏర్పడక మునుపు నుంచీ కూడా రాజధాని సమస్యపై వివాదాలున్నాయి. శ్రీబాగ్ ఒడంబడికను మన్నించే ఉద్దేశంతో రాజధానిని రాయలసీమ ప్రాంతాన గల తిరుపతిలో స్థాపించాలని మా పార్టీవారు కూడా కూడించారు. అప్పుడు మా ప్రతిపాదనను ఎవరూ అంగీకరించలేదు. ఆ తర్వాత తాత్కాలిక రాజధానిని కర్నూలులో నెలకొల్పాలని నిర్ణయించారు. రాష్ట్రాభివృద్ధి తరువాత శాశ్వత రాజధాని నిర్ణయం శాసనసభ్యులే చేస్తారని అప్పుడొప్పుకొన్నారు

కాని దురదృష్టవశాత్తు రాజధాని సమస్యపై గత శాసనసభలో యిట్టి నిర్ణయమేమీ జరగలేదు. శ్రీబాగు ఒడంబడికను పురస్కరించుకొని రాజధాని రాయలసీమలో నేవుండాలని వాదించిన కాంగ్రెసువారూ రాయలసీమ శాసనసభ్యులూ కూడా 1955 అక్టోబరు నాటికి రాజధానిని విశాఖపట్నంలో నెలకొల్పాలన్న పతిపాదనను సమర్థించడం చాలా విచిత్రంగా వుంది. అసలు దీన్నిలట్టి వారు వారు ప్రజలను మోసగించ తలచుచున్నారని నేనుభావించవలసి వచ్చింది. ఇలాగ వారెన్నాళ్ళు కాలక్షేపం చేయగలరు తారు?

కర్నూల్లో తాత్కాలిక రాజధానిని నెలకొల్పాలని రాయలసీమ ప్రజలు కోరితే మా పార్టీవారు అందు కర్థ్యతరం పెట్టలేదు. కాగా మద్రాసులోనే శాశ్వత రాజధానిని పేర్కొనాలని మాత్రమే.

శ్రీబాగ్ ఒడంబడిక - పేరుతో మోసం

శ్రీబాగ్ ఒడంబడికను మన్నించనిదే ఆంధ్రరాష్ట్రం మన్నదు. అని ఆందోళన చేసిన రాయలసీమ శాసనసభ్యులు విశాఖపట్నానికి రాజధానిని మా చెలన్న తీర్మానానికి అనుకూలంగా వోటు చేసినప్పుడు ఆ శ్రీబాగు ఒడంబడిక ఏమైంది? రాయలసీమ సభ్యులు చేస్తేయాటలకు చేసే పనులకు ఎక్కడైనా పొత్తుందా?

లచ్చన్నగారు ఇలా మాట్లాడుతూ వుండగా స్పీకరు కలగజేసుకొని లచ్చన్నగారు తమ రాజీనామా కారణాలను మాత్రమే పేర్కొనవలసిన ఇతర అప్రస్తుత విషయాల లోకి పోరాదని హెచ్చరించారు.

శ్రీ లచ్చన్న: నేను చెప్పేదంతా నా రాజీనామా కారణాలకు సంబంధించినదే. నేను అప్రస్తుత విషయాల్లోకి పోకున్నానని స్పీకరు భావించి నట్లయితే నన్ను నిరోధించవచ్చును.

(ప్రకాశం పంతులు: లచ్చన్నగారు చెప్పదలచుకొన్నదంతా చెప్పనివ్వండి

అనంతరం లచ్చన్నగారు తాను మంత్రివర్గంలో ఏపరిస్థితులలో చేరినదీ వివరిస్తూ ఇలా అన్నారు:

రాజధానిసమస్యపై మాపార్టీ అభిప్రాయం నేను స్వేచ్ఛగా కట్టుబడిఉండవచ్చునన్న హామీ మీద నే మంత్రివర్గంలో చేరాను. నన్ను మంత్రివర్గంలో చేరతలపెట్టినపుడు ఒక ప్రముఖ వ్యక్తిని రాయబారం పంపించారు రాజధాని సమస్యపై మాపార్టీ వారక అంటించినవైఖరిని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిగార్లకు నేను వివరించాను

ఆ తర్వాతనే మంత్రిగా క్రమణ స్వీకారం చేశాను.

రాజధాని సమస్యా నిర్ణయానికి శాసన సభ్యులకు అవకాశం ఇస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. అలాగే నవంబరు 30వ తేదీన ఆసమస్య శాసనసభలో చర్చకువచ్చింది. అంతకు ముందు మంత్రివర్గంవారు అత్యవసర సమావేశం జరిపి నన్ను తటస్థంగా వుండమని కోరారు

రాజధాని తీర్మానం వోటుకు వచ్చేసరికి ప్రకాశం పంతులుగారి మీదగల గౌరవంకొద్దీ నేను తటస్థంగావున్నాను. కాని నేను చేసింది పొరపాటు అని తర్వాత గ్రహించాను. మాపార్టీకి చెందిన ఇతర సభ్యులు కూడా తటస్థంగా వున్నారు. ఆ తర్వాత డిసెంబరు 1 వ తేదీన మాపార్టీవారి సమావేశం అయి తమ కార్య విధానాన్ని నిర్ణయించుకొన్నారు. నా పొరపాటుకు ప్రాయశ్చిత్తంగా నేను నా మంత్రి పదవికి శాసన సభ్యత్వానికి రాజీనామా ఇస్తానన్నాను.

తరువాత మా పార్టీవారు రాజధాని సమస్యపై తమ వైఖరిని పునరుద్ఘాటిస్తూ తీర్మానం చేశారు. ఆ తీర్మానోద్దేశాన్ని నేను ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రికి తెలియజేశాను. అప్పుడు మంత్రివర్గ సమావేశం జి.పి, బడ్జెటు డిమాండ్లపై ప్రభుత్వాన్ని సమర్థిస్తూ వోటు చేయాలని కోరారు. అప్పుడు మా పార్టీ ఆదేశానికి వ్యతిరేకంగా నేను పడవలసినన, మంత్రివర్గ తీర్మానానికి నా అసమ్మతి తెలియజేశాను.

శాశ్వత రాజధాని విషయంలో ముందు నిర్ణయం జరగనిదే బడ్జెటు డిమాండ్లపై శాసన సభలో నిర్ణయాలు జరగరాదని నేను చెప్పాను నా మాటలను మంత్రులు ఖాతరు చేయలేదు అప్పుడు గత్యంతరం లేక నేను రాజీనామా యివ్వవలసి వచ్చింది.

తర్వాత నన్ను పతిపక్షవారు కలుసుకొనగా ప్రభుత్వ డిమాండులను వాటి యోగ్యతనుపట్టి నేను వోటుపడుతానని చెప్పాను. ఆంధ్రదేశంలో సుస్థిర మంత్రివర్గం వుండాలనేదే మా పార్టీ అభిప్రాయం. ప్రకాశం పంతులుగారే రాష్ట్రానికి నెలకొల్పాలని మొట్టమొదటగ రగడ లేవదీసింది లచ్చన్నగారి పార్టీయే నని అన్నారు.

బర్మాతో బ్రిటన్ ఒడంబడిక రద్దు

రంగూన్, జనవరి 5

బ్రిటన్ - బర్మా రక్షణ ఒడంబడిక ఆరేళ్ళ గడువు నిన్నటితో పూర్తి అయింది. దీని స్థానంలో, రక్షణ ఒడంబడికకు బదులు, ఒక స్నేహపు టొడంబడిక మాత్రం చేసుకోవాలనీ, నిన్ననే దాని మీద సంతకాలు చేయాలనీ, బర్మా ప్రభుత్వం మొదట ఉద్దేశించింది.

కాని, ఈ విషయంలో రెండు దేశాల ప్రభుత్వాలకూ తీవ్ర భేదాభిప్రాయాలేర్పడ్డాయనీ, దాని ఫలితగా కొత్త ఒడంబడిక తయారవలేదనీ తెలుస్తూంది.

పాత ఒడంబడిక ప్రకారం బర్మా సేనకు తర్ఫీదు నివ్వడమూ, దానికి కావలసిన ఆయుధాలను సేకరించడమూ బ్రిటన్ గుత్తకు తీసుకుంది. ఒక బ్రిటిషు ఉన్నత సైనికాధికారి వర్గం, ఆ ఒడంబడికను అవకాశంగా తీసుకొని బర్మాలో తిష్ఠ వేసింది.

ఈ పరిస్థితిని అంతమొందించి తన సేనల వ్యవహారాలను ఇక తనచేతిలోకి తీసుకోవాలనీ, బ్రిటిష్ మిలిటరీ పెత్తనాన్ని తగ్గించాలనీ బర్మా ప్రభుత్వానికి తన అభీష్టాన్ని స్పష్టంగా వ్యక్తం చేసింది.

ఇందుకు బ్రిటన్ ఒప్పుకోనందువల్ల పాత ఒడంబడిక రద్దయిందే కాని, కొత్తదేదీ అమలులోకి రాలేదు.

ప్రకాశంగారి జవాబు

తర్వాత ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు లచ్చన్నగారి ప్రకటనకు జవాబుగా ప్రతి ప్రకటన చేశారు.

లచ్చన్నగారిని మంత్రివర్గంలో చేరకలసిందని తానెవరినీ రాయబారం పంపలేదనీ లచ్చన్నగారు అన్నారు తమకు విబేధం ఏమీ లేదని ఆత్మీయతతో స్నేహంగా వుండవలసి తన అభిమతమ కూడా అన్నారు.

అయనింకా ఇలా అన్నారు;

రాజధాని సమస్యపై అసెంబ్లీలో వోటు చేయకపోతే కొత్తగా వచ్చినవారు తాను తటస్థంగా వుండడంవల్ల తన పార్టీ వారిలో గందరగోళం వ్యాపించిందని లచ్చన్నగారనడం సరికాదు. తమ పార్టీవారు ఇటీవల ఢిల్లీలో చేసిన తీర్మానం సంగతి ఆయన వారికు తెలియచేశారు ఆ విషయంపై వారి వాదనలు రంగాగారితో చేరుతూన్నాడాను.

లచ్చన్నగారు తమ పార్టీ ఆదేశాను సారం పడవలసినదేనని రంగాగారు పట్టుబట్టారు. లచ్చన్నగారు మంత్రివర్గంలో వుండి మంత్రులకు వ్యతిరేకంగా ఎలా ఓటు చేస్తారని అడిగాను. అయితే లచ్చన్న రాజీనామా యివ్వాలని రంగాగారన్నారు.

లచ్చన్నగారు రాజీనామా యివ్వాలని మంత్రివర్గం నిర్ణయించకముందే తాను రాజీనామా యిస్తున్నట్లు లచ్చన్నగారు పత్రికల్లో ప్రకటించారు.

రాష్ట్రాంగం ప్రకారం మంత్రివర్గంలో కలసి వోటుచేయాలని లచ్చన్నగారితో చెప్పాం. కాని కర్నూల్లో శాసనాల తద్దుకు వ్యతిరేకంగా వోటుచేయాలని తమ పార్టీవారు ఆదేశం యిచ్చినట్లు లచ్చన్నగారు చెప్పారు అటువంటిస్థితిలో లచ్చన్నగారు రాజీనామా యివ్వాలని మంత్రులంతా భావించారు

లచ్చన్నగారు తమ రాజీనామా లేఖను ప్రచురించడానికి అనుమతి కోరారు. నేను అనుమతించాను. ఇంతకీ లచ్చన్నగారు తమ ప్రకటన మొత్తంమీద నాపై విశ్వాసం ప్రకటించినందుకు సంతోషం.

లచ్చన్నగారితో మాట్లాడిన సంగతుల అంతరంగం అయ్యంగారు నాకు రాశారు ప్రయోజనం చర్చల ప్రక్రియ ఇక్కడ లేవడం మంచిదికాదు. గతచరిత్ర తవ్వడం నాకిష్టంలేదు. కాని లచ్చన్నగారిని మం

సంక్రాంతికి ఊరూరా యువజనోత్సవాలు

జరుపవలసిందని రాష్ట్ర యువజన ఫెడరేషన్ కార్యదర్శి విజ్ఞప్తి

పాలకొల్లు, జనవరి 5

ఆంధ్ర జాతీయ జీవితానికి వన్నె తెచ్చేవిధంగా యావదాంధ్ర దేశంలోని యువకులు సంక్రాంతికి ఆటలు, వైజ్ఞానిక పోటీలుద్వారా పెద్ద ఎత్తున యువజనోత్సవాలు జరుపవలసిందని రాష్ట్ర యువజన ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ చెరుకూరి నారాయణరాజుగారు ప్రకటించారు.

వారిప్రకటనం తెలియజేశారు:

ఆంధ్ర రాష్ట్రావతరణ పిమ్మట మొదటిసారిగా సంక్రాంతి వస్తున్నది. యువకులనుశారీరకంగా, వైజ్ఞానికంగా అభివృద్ధిచేయుటకు గత 15 సం॥ లుగా యువజన సంఘాలు సంక్రాంతికి ఆటలు వైజ్ఞానిక పోటీలు విరివిగా జరుపుటద్వారా యువకులను కోడి పందాలు, జూదాలు, పేకాటల వెండలైన దురలవాట్లు నుండి మరలించుకున్నాయి.

ఈ సత్సాంప్రదాయాన్ని వేడెంకా మందుకు తీసుకొనిపోవటకు ఇదే అవకరం వుంది. ఆంధ్ర జాతీయ పునరభివృద్ధికి యువకులందరు పడుముల విరించేటట్లు చేయవలసి వుంది.

అందుకే రాష్ట్రంలోని యువజన సంఘాలన్నీ సంక్రాంతిని "యువజనోత్సవం"గా జరపవలసిందిగా కోరుతున్నాను. ఆటలు పోటీలు, వైజ్ఞానిక పోటీలు జరపి మన సంఘాలని దుకాణాలా అన్నిటిని దూరుపుపుపలుపిందని, ఆంధ్రజాతి రూపు రేఖలు దిద్దే అవ్వు పొయలుగా యువకులను తక్కిదు చేయటానికి ఈ యువజనోత్సవాలు ప్రాతకదిక కావాలని విజ్ఞప్తి చేస్తున్నాను

మొగిలమ్మవంకకు ఆనకట్ట నిర్మించాలి

కల్లూరు రైతుసంఘం అభ్యర్థన

కల్లూరు, జనవరి 8

చిత్తూరుజిల్లా చంద్రగిరి తాలూకా కల్లూరు గ్రామానికి యే విధమైన నీటి వసతి లేక రైతాంగం అనేక ఇబ్బందులకు గురియవుతున్నారు. కల్లూరు సమీపంలోనున్న మొగిలమ్మ వంకకు ఆనకట్టకట్టి అనిచిన చెరువులుపుల్చించి సుమారు 1500 ఎకరాలు భూమి సాగుకు తోడ్పడడానికి అవకాశం వుంది.

ఇటీవల కల్లూరుపోర్టు గ్రామ రైతుసంఘం యాజమాన్యాన సంఘ కార్యకర్త శ్రీ కె. యస్. నస్రేన్ సాహెబ్ మంత్రి తిమ్మారెడ్డిగారిని కలుసుకొని మొగిలమ్మవంకకు ఆనకట్టకట్టి రైతులను దుస్థితినుండి తొలగించాలని కోరుతూ ఒక మెమొరాండం సమర్పించారు.

పట్వారీ దౌర్జన్యాలకు వ్యతిరేక ప్రదర్శనం

జగిత్యాల, జనవరి 2

కరీంనగరం జిల్లా ఇటీలా గ్రామ రైతులు 2 మండలుండి పట్వారీ సాగిస్తున్న దౌర్జన్యాలకు వ్యతిరేకిస్తూ తహశీల్దారు ఆఫీసుముందు నిన్ననొక పెద్దప్రదర్శనం జేశారు. తహశీల్దారుకు ఒక మెమొరాండం ఇచ్చారు.

తహశీల్దారు రైతులనుండి సాక్ష్యాలు తీసుకొన్నారు.

వరి కోతల ద్వారా రు. 1442 లు విరాళాలు

విజయవాడ తాలూకా గ్రామాల నుండి

విజయవాడ, జనవరి 5

వరికోతలద్వారా కమ్యూనిస్టుపార్టీ నిధికి తోడ్పడవలసిందని జాతీయోద్యమించిన పిలుపు మన్నించి విజయవాడ తాలూకాలో మొత్తం 29 గ్రామాలలో 1228 గ్రుంపు మీటింగులు, రైతులు, యువజనులు, తదితరులు సమకూర్చిన రూ. 1442-8-0 సేకరించిన మొత్తం కమ్యూనిస్టుపార్టీ నిధికి సమర్పించబడింది.

సంధ్యాల

సంధ్యాల పట్టణంలో 10 వ తేదీ ఏర్పాటు చేయబడిన సినిమాను సర్వీసు నిలుపుదల చేయబడింది. సమస్య యజమానులకు పెట్రోలు కూడా గిట్టుబాటు కాలేదట.

ఆంధ్ర రాజధాని నిర్ణయ సమస్య

ఆంధ్ర షెడ్యూల్డుకేస్ట్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 6

ఆంధ్రా షెడ్యూల్డు కేస్ట్స్ ఫెడరేషన్ కార్యనిర్వాహక సభ్యులందరు అన్ని విధాల రాజధానికి అనుకూలమైన విజయవాడ - గుంటూరు ప్రాంతానికి మాత్రమే ఓటు చేయవలసిందని కోరుతూ రాష్ట్ర షెడ్యూల్డు కేస్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు కె. మోజెస్ గారు ఒక ప్రకటన చేశారు.

షెడ్యూల్డుకేస్ట్స్ ఫెడరేషను సభ్యులు ప్రభుత్వానికి ప్రతిపక్షంలోనే ఉండి గవర్నరుకూడా పీఠ తెలియజేశారు.

రాష్ట్రం పునర్వ్యవస్థీకరణ నిమిత్తం బడిన ఫజల్ అలీ కమిషన్ కలవ భాషా రాష్ట్రాలు ఏర్పాటుకు ఎట్టి ప్రయోజనం కలుగదని, కొంతకాలంపాటు ప్రజాందోళన జరుగుటకు మాత్రమే అది దోహదమవుతుందని నిరసించారు.

ఇరానస్థాలు విద్యార్థుల తలలు గొరిగివేత

ముసాదిక్ అనుకూల ప్రదర్శనలకు కక్ష వహించిన పోలీసు దుశ్చర్య

టెహరాన్, జనవరి 5

టెహరాన్‌లో మాజీ ప్రధాని ముసాదిక్‌కు అనుకూలంగా స్కూలు విద్యార్థులు బాలికలు పెద్ద ప్రదర్శనలు జేయగా పోలీసులు ఆగ్రహించి బాలకులను పట్టుకొని వారి తలలను గొరిగినారు.

ఎనిమిది పదైనమిది ఏండ్ల వయస్సు గల్గిన బాల బాలికలు చేయుచుండిన దాదా జానవభా (మజ్లిస్) భవనం ముందు ప్రదర్శనలు జేశారు మాజీ ప్రధాని ముసాదిక్ శిక్షకు వ్యతిరేకంగా ఈ ప్రదర్శనలు జరిగాయి.

జానవ సభకు కాపలా కాస్తున్న పోలీసులను నుంచోనిస్తూ "ముసాదిక్ చిరంజీవి ఆయుగాక!!" అంటు వారు నినాదాలిచ్చారు

పోలీసులు అనేక మంది విద్యార్థులను బాలికలను అరెస్టుచేశారు. బాలికల తలదండలు హామీపై వారిని విడుదల జేశారు.

తలలు గొరిగించిన తర్వాత విద్యార్థులను అనగంటలు జైలులో వుంచి విడుదల జేశారు. అల్లరుకు కేంద్రం అని చెప్పి జానవసభ సమీపంలోని ఒక బాలికల స్కూలును పోలీసులు మూసివేశారు.

15 రోజులలో ఎన్నికలు జరగబోతున్నాయి. అందుకోసం ప్రభుత్వం ఎన్నికల నిబంధనలు ప్రకటించింది.

ముసాదిక్ తరఫున "టూడే" పార్టీ ఆందోళన రెచ్చగొడుతున్నదని అధికార వర్గాలవారు భావించు కున్నారట.

పాక్ - అఫ్ఘనిస్థాన్ ఒడంబడిక

త్వరలోనే రాయబారులు

కరాచీ, జనవరి 5

పాకిస్థాన్, - అఫ్ఘనిస్థాన్ ప్రభుత్వాలు ఒకొక్క ఒడంబడికను చేయబోవడానికి రాయబారాలు సాగిస్తున్నాయి. 1921 నాటి బ్రిటిష్-అఫ్ఘనిస్థాన్‌ల ఒడంబడికను అడేశాలు రద్దుచేసికొని తిరిగి కొత్త ఒడంబడిక చేయడానికి బోరున్నందున ఇరుదేశాలవారు వచ్చినారు. ఆ ఒడంబడికలోని ఇప్పటి పాకిస్థాన్ సరిహద్దుల విషయం కూడా వుంది.

పాకిస్థాన్ - అఫ్ఘనిస్థాన్ ఒడంబడికగురించిన సమాచారాన్ని అఫ్ఘనిస్థాన్ పాకిస్థాన్‌కు పంపిస్తుంది తెలియస్తూంది.

పాకిస్థాన్‌లోని అఫ్ఘన్ రాయబారి సర్దారు మహమ్మద్ ఆతిక్ ఖాన్ రఫీక్ ఈ నెల 12 వ తేదీన వారంలో ఇచటికి వచ్చినట్లు రాయబారాలు ప్రారంభమవుతాయి.

అఫ్ఘనిస్థాన్ పాకిస్థాన్ సరిహద్దు, దురాండ్ రేఖను గురించి వచ్చే సంప్రతింపులలో చర్చించారట. ఫక్తూస్థాన్ సమస్య విషయమైనా కూడా ఈ ఒడంబడికలో దృష్ట్యా చర్చించారని తెలుస్తోంది.

కాంబోడియాలో విర్బంధ సైనిక సవరీకరణ

సైగాన్, జనవరి 5

21.25 ఏండ్లవయస్సు వయసుగలవారి నందరిని నిర్బంధంగా ఒక సంవత్సరం సైనికులుగా చేర్చుకొనేందుకు కాంబోడియా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

ఇటలీ మంత్రివర్గం రాజీనామా

రోమ్, జనవరి 5

ఇటలీ ప్రధాని గ్యిలెప్పె పెల్లా నేడు తన మంత్రివర్గం రాజీనామాను, ఇటలీ అధ్యక్షునికి అందజేశాడు.

ఈనేళ ఒక పార్టుగంటసేపు జరిగిన సంప్రదింపుల అధ్యక్షతన సమావేశంలో ఈరాజీనామా నిర్ణయం జరిగింది.

ప్రభుత్వంచేత ఇప్పటికన్నా ఇంకా మితవాద విధానాలను అనుసరించవలసిందిగా ప్రధాని పెల్లా కోరికలాలంగా ప్రకటిస్తున్నాడు. రాష్ట్రపతి పాదులకు మరింత సున్నితంగా ఉండే ధోరణిని ప్రవేశపెట్టవలసిందిగా కోరుతున్నాడు.

ఇప్పటి మంత్రివర్గం స్థానంలో, రాచనిశ్చాదులను, జిరీ మితవాదులను కలుపుకొని ఒక కొత్త మంత్రివర్గాన్ని ఏర్పరచడానికి పెల్లా సమర్థుడని అన్ని ఏర్పాట్లూపూర్తిచేశాడు. ఆయా పార్టీల అంగీకారం కూడా సంపాదించాడు.

కాని చివరి నిమిషంలో, పార్లమెంటులోని అధిక క్రిస్టియన్ పార్టీ యువకవర్గాలు తమ తీవ్ర అసంతృప్తిని తెలియజేశారు పార్లమెంటు క్రిస్టియన్ పార్టీలో వామపక్షవాదులు కేంద్రం లేక్కా కొత్త మంత్రివర్గాన్ని తాము వ్యతిరేకిస్తామని జాన తెలుపడంతో, పెల్లా ఈనేళ తనమంత్రివర్గం అత్యవసర సమావేశాన్ని జరిపి, రాజీనామా నిర్ణయం తీసుకున్నాడు.

కొత్త మంత్రివర్గం ఏర్పడేవరకూ పెల్లా మంత్రివర్గాన్నే అధర్మ ప్రభుత్వంగా ఉండాలని ఇటలీ అధ్యక్షుడు ఇటాలీ ఉత్తరువు చేశాడు. కొత్త ప్రధానిని నిర్ణయించేదుకు గురువారం నుండి అధ్యక్షుడు సంప్రతింపులు ప్రారంభిస్తాడని తెలుస్తోంది.

ఎలిజబత్ రాణికి సన్మానం

బుగాండా శాసనసభ అసమ్మతి

కంపాలా, జనవరి 5

బుగాండారాజు కబాకా పదవీచ్యుతుడై ఉన్నతకాలం ఎలిజబత్ మహారాణిని తగు రీతిని సన్మానించడం సాధ్యపడదని వివరం పూర్వక గా విజ్ఞప్తి చేయాలని బుగాండా లాస్‌కిళ్ళ (శాసనసభ) తీర్మానంచేసింది.

ఫిబ్రవరిలో రెండురోజుల 'శోక దినం' జరపాలని కూడా ఈ శాసనసభ తీర్మానించింది. కాబాకా తిరిగి వచ్చే వరకు ప్రజలు వినోద స్థలాలకు వెళ్ళకుండాలని కూడా మరొక తీర్మానం చేశారు.

ఏప్రిల్ 28 న యుగాండా మంత్రి పట్టాభిషేకానికి ఎలిజబెత్ రాణిఅను కున్నారు. [illegible]

ప్రెసిడెన్షియల్ అభ్యర్థి

[illegible]

అసెంబ్లీ వద్దుపై చర్చ

[2 వ పేజీ తరువాయి]

కరాచీ తీర్మానంలో చిన్న రైతులు [illegible] జోలుబాధితులకే పాకతో [illegible] పన్నుల నేలగూడదని [illegible] ప్రభాకరాలు 10 [illegible] లోపు పన్ను చెల్లించే [illegible] రద్దుచేయండి [illegible] పన్నులమీద పన్ను వేయండి.

జమీందార్లకు మీద నష్టపరిహారం చెల్లిస్తున్నారు. [illegible] జమీందార్లు ఇస్తున్న పేమ్మన్లు చెల్లించుటలేదు. మీద 1 కోటి రూపాయలు వస్తాయి. వాటిని రైటాఫ్ చేయకుండా ఉంచితే ఆంధ్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది.

కౌలుదార్లకు రక్షణ యిచ్చే చట్టం తీసుకొనరావాలి.

మైనర్ యిరిగేషన్ పనులు చేయించాలి. సాధ్యమైనంత త్వరలో భూసంస్కరణలు ప్రవేశపెట్టాలి.

శ్రీ ఎందర్ప రామేశం

కోతి తీర్మానాలపై కొన్ని సూచనలు చేయదలచాను.

శీఘ్రంగా పాత ఆక్టులు రద్దుచేసి మలచబడిన చట్టాలు తేవలయునని కోరుచున్నాను.

భూమిపంపకం విషయంలో శ్రద్ధ తీసుకొంటే ప్రభుత్వాన్ని బలపరుస్తానని మనవి చేస్తున్నాను.

ఆదాయపుపై శిస్తులు చేయటం న్యాయం. గిడ్డిమైన మొత్తం కనుపరచి పన్నులు వసూలు చేయాలి.

విశాఖపట్టణం శ్రీకాకుళం జిల్లాలు మైనరు యిరిగేషన్ పనులు చేయించాలని కోరుకున్నాను.

ఆ జిల్లాలకు తగిన యింజనీరింగు స్టాఫును నియమించాలి.

శ్రీ అప్పారావు (కా.)

బంజరుభూములు రైతులకు ఇవ్వడం జమీందారీ, యినాందారీ పద్ధతులు రద్దు మొదలగు పనులు చేయాల్సి వుంటుంది. నష్టపరిహారం చాలా మందికి ఇవ్వలేదు. మూడు డిబెంచర్లు, మంగళగిరి జడ్జీలు వున్నారు. చాలా ఆలస్యమవుతుంది.

నష్టపరిహారం రద్దుచుటకు గవర్నమెంటువద్ద డబ్బు లేదు. కాబట్టి బాండ్సు 33% చొప్పున యిస్తే బాగుంటుంది.

సర్వేలు తొందరగా చేయటం ఎక్కువ.

కౌలుదారి బిల్లు తేకపోవడం. కాంగ్రెసు గవర్నమెంటు తెస్తేనే బాగుంటుంది. విశ్వనాథంగారు తెస్తారని నమ్మకున్నాను.

బంజరు భూములు విషయమై కమిటి వేస్తే బాగుంటుంది.

వెనుకబడిన ప్రాంతాల్లో మాటలో రియం ప్రకటించాలి. అలాంటి అవసరముంది. కొన్ని బ్యాంకులు, కోఆపరేటివ్ లాండ్ మార్టిగేజు బ్యాంకులు ఏర్పాటు చేయాలి.

శ్రీ బి. శంకరయ్య [కమ్యూ]

భూమి పంపంధమైన అభివృద్ధిచేస్తే ప్రభుత్వ ఆదాయం పెరగడానికి, ప్రజల జీవిత ప్రమాణం పెరుగడానికి తోడ్పడుతుంది. ప్రభుత్వ విధానంలో యోగ్యతా లేనట్లుంటే అభిప్రాయం లేదు. మాటల్లో ప్రజాస్వామిక మాటాడుతారు. ఆచరణలో మాత్రం మన ప్రభుత్వానికి అలాంటిది లేదు.

వెంకటగిరి జమీందారు అన్ని సౌకర్యాలు అనుభవించుచున్నాడు. చిలకలూరు చింతాలలో ట్రాక్టర్లుపెట్టి దున్నుతున్నాడు. పూర్వం తీసుకున్న యీ భూములు శేష.

శ్రీకాకుళం గ్రామాల్లో అనేకతగాదాలు నుంచి అనుభవించుచున్న హక్కుగల రైతులు పోగొట్టుకొన్నారు.

అల్లూరులో నూరుబాటి సుందరరామయ్య 300 ఎకరాలుంటే కూడా

గుమిగూడి బ్రిటిషు వ్యతిరేక నినాదాలిచ్చారు.

ఇటీవల బ్రిటనొక పెద్దిపత్రికరాయబారవర్గాల ఉద్యోగాలకు సభ్యుల మధ్య జరిగిన సంభాషణలు కొన్ని ఇంటర్వ్యూ "యూరపియన్లను పంపివేయండి" అని ప్రజలు నినాదాలు చేశారు. ప్రధాన మంత్రికూడా వ్యతిరేకంగా నినాదాలిచ్చారు. సమీపం అధికారంకోసం బ్రాహ్మణులుతున్నారని ఇటీవల నివేదికలు వచ్చాయి.

బ్రిటకోలోవున్న రాజు కాబాకాకు చేల సూచన ఇస్తామని బ్రిటిష్ ప్రభుత్వం ఆశ చూపెట్టిందు, [illegible] హత్యకు అతను [illegible] కోరినదని బ్రిటిష్ వెళ్ళిన [illegible] తెలియజేశారు.

[illegible]

ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెట్లు కార్యకర్తలు తగాదాపరిష్కరించాలి

అధికారులకు విజయవాడ ప్రెస్ కార్మికుల హెచ్చరిక

విజయవాడ, జనవరి 6

విజయవాడ ప్రెస్ కార్మిక సాధారణ సంఘం సమావేశం శ్రీ పంచర్ల కనకయ్యగారి అధ్యక్షతన సమావేశమై కన్యకా పరమేశ్వరి చేనేతగల సూచెమిల్లు యజమానులు ఎట్టి కారణం లేకుండా కార్మికులను తొలగించినందుకు తీవ్రనిరసన తెలుపుతూ తీర్మానం చేశారు. పోటీ కార్మికులతో మిల్లు నడిపించుటకు చేయు ప్రయత్నాలను ఖండించారు. కొంటుపే మిల్లులను తెరచి కార్మికులందరిని పనిలో పెట్టుకోవాలని యజమానులను కోరారు. అందుకు సత్వరచర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

సంక్షిప్తవార్తలు

కనిగిరి

ఖోస్లా కమిటీ సూచనల మేరకు నందికొండ ప్రాజెక్టును నిర్మించాలని కోరుతూ కనిగిరి తాలూకా చేరేసు పల్లె, పామనుంతునిపాడు, పాలేశ్వరం, గ్రామాలకోసు ఉదయగిరి తాలూకా కరిగుంటపాడు గ్రామంలోను నందికొండ ప్రాజెక్టు సభలు జరిపి తీర్మానాలు చేసారు.

అనికేపల్లి

నెల్లూరుజిల్లా అనికేపల్లి గ్రామ పంచాయితీబోర్డు ఉపాధ్యక్షుల ఎన్నిక యిటీలు జరిగింది. కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ బి. రామయ్యగారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మునగలపీడు

మానుకోట తాలూకా మునగలపీడు గ్రామంలో శ్రీ కాకిరెడ్డిగారి అధ్యక్షత క్రింద జరిగిన సభ డిసెంబరు 24 వ తేదీన జరిగింది. సభకు 600 మంది ప్రజలు వచ్చారు. శ్రీ రామచంద్రారెడ్డి, పి. వెంకట్రామయ్య, కృష్ణారెడ్డిగార్లు ఆంధ్ర మహాసభ పుస్తకాన్ని గురించి వివరించారు.

మొదమతుర్తి

మానుకోటతాలూకా మొదమతుర్తి గ్రామంలో డిసెంబరు 25 వ జరిగిన సభలో శ్రీ రామచంద్రారెడ్డిగారు ఆంధ్ర మహాసభ కార్యక్రమాన్ని గురించి ఉపన్యసించారు సభకు 400 మంది ప్రజలు వచ్చారు. సభలో ఆంధ్ర మహాసభకై విరాళాలను పోగు చేశారు.

కొదుమూరు

ఖమ్మం తాలూకా కొదుమూరు గ్రామంలో డిసెంబరు 31 వ తేదీన శ్రీ రాయల వీరయ్యగారి అధ్యక్షత క్రింద జరిగిన సభ జరిగింది. సభలో పాల్గొంటుంది ప్రజలు పాల్గొన్నారు. జిల్లా రైతుసంఘాలు శ్రీ రావిళ్ళ బసవరావయ్యగారు ఉపన్యసించారు శ్రీ రావిళ్ళ సత్యనారాయణ, రావిళ్ళ రామలింగార్లు కూడా ప్రసంగించారు.

జిల్లేడుపాడు

తుని తాలూకా జిల్లేడుపాడు, పైటికొండ గ్రామాలలో డిసెంబరు 29, 30 తేదీలు జరిగిన సభలు. ఏలేశ్వరం, పంపాప్రాజెక్టుల నిర్మాణం 50 వేల ఎకరాలు సాగుచేయవలసి, 80 గ్రామాలవారిని కరువుకుండి కాపాడాలని ఆంధ్ర ప్రభుత్వం వారిని కోరుతూ ఈ సభలలో తీర్మానించడమైంది. ఈ రెండుసభలలోనూ శ్రీ వంగలాని సీతారాము [illegible] సమర్థించారు.

గుంతకల్లు

గుంతకల్లు మునిసిపల్ వర్కర్సు కాలనీలో మునిసిపల్ వర్కర్సుయూనియన్ ఆధ్వర్యాన ఈ నెల 6 వ తేదీన జరిగింది. శ్రీ కె. ఆర్. నిరంజనాచారి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ హనుమప్ప, కె. నాగన్నగార్లు మాట్లాడిన పిదప, సదస్యులు మునిసిపల్ కార్మికుల సమ్మెను బలపరుస్తూ, వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం నెరవేర్చాలని, సమ్మెకారణమైన స్థానికాధికారులపై [illegible] తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు.

[illegible] మీకు చేతనయినట్లుగా ఉద్యోగం, కవు, నిరుద్యోగానికి [illegible] పాల్గొనండి.

అంచేత కొత్త తీర్మానాన్ని [illegible] చాలని సభవారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

తరువాత రెవిన్యూ మంత్రి శ్రీ కె. కోటిరెడ్డిగారు [illegible]

రేడియో

జనవరి 9 శనివారం

విజయవాడ (251.2 మీటర్లలో)

ఉదయము 6.30 [illegible] 7.0 [illegible]; [illegible] 8.0 [illegible]; మధ్యాహ్నం: 1.0 [illegible]; 1.30 గీతి; 1.40 [illegible]; [illegible] 4.0 [illegible]; [illegible] : 5.30 కృష్ణులు; 6.0 [illegible]; 6.15 స్థానిక ప్రకటనలు వాతావరణం; 6.20 వాద్యసంగీత; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 (కె. వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమం, కవి రచించిన పట్టాలు (రూపకము) రచన: ఆరుద్ర, నటీనటులు: సావిత్రి, జోగారావు; 7.30 కల్పిత - శ్రోతలు కోరిన పాటలు; 8.0 త్యాగరాయ కృతులు; 8.30 ఎస్. ఎస్. వి. ఎస్. మహాలక్ష్మి; 9.0 (ఆం. వా); 9.15 బయోలిస్టైన రాగప్రస్తారము; 9.30 నేమనల్ ప్రోగ్రామ్; 11.0 శుభరాత్రి.

మద్రాసు (బి) (270.8 మీటర్లలో)

ఉదయము: 6.55 [illegible]; 7.0 (కె. వా); 7.15 వాతావరణ సూచన ఉదయగానము; 7.30 బాలానంద; 8.0 (ఆం. వా); మధ్యాహ్నము: 1.0 గీతమాలిక; 1.50 (ఆం. వా); 1.40 గీతమంజరి; 1.50 (కె. వా); 2.0 వీణ; 4.30 పాశ్చాత్య సంగీతం; సాయంత్రం: 5.30 వీణ; 6.15 వాతావరణ; 6.30 గ్రామస్థుల కార్యక్రమం [illegible] (కె. వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమం, కవి రచించిన పట్టాలు (రూపకము) రచన: ఆరుద్ర, నటీనటులు: సావిత్రి, జోగారావు; 7.30 సంస్కృత రూపకములు (ప్రకటనం); 7.45 జంత్ర సమ్మేళనం; 8.30 కీర్తనలు; 9.30 నేమనల్ ప్రోగ్రామ్; 11.0 శుభరాత్రి.

హైదరాబాద్ (411.0 మీటర్లలో)

ఉదయము: 6.55 సుప్రభాత్; 7.0 (కె. వా); 7.15 ఆర్. స్వామినాథన్ 7.45 [illegible] : భజన్; 8.0 (ఆం. వా); 8.15 (హిం. వా); 8.30 గీత్; 8.45 భజన్; మధ్యాహ్నం: 12.30 రాగ్ రాగిణి; 12.50 (ఆం. వా); 1.0 కమెంటరీ; 1.30 గీతలు; 1.50 (కె. వా); సాయంత్రం: 5.30 ఆర్. స్వామినాథన్; 6.0 కన్నడ సంగీతకార్యక్రమం; 6.30 రాగ్ అహిరి; 6.40 స్థానిక ప్రకటనలు; 6.45 గ్రామసీమ; 7.0 (కె. వా); 7.15 గ్రామసీమ; 7.45 (ఆ. వా); 8.15 గీత్; 8.30 దాదా భజన్; 8.45 భజన్; 9.0 (ఆం. వా); 9.15 (ఉ. వా); 9.30 నేమనల్ ప్రోగ్రామ్; 11.0 శుభరాత్రి.

నెల్లూరు

నెల్లూరు మునిసిపల్ ఎలిమెంటరీ టీచర్ల యూనియను సమావేశం ఈనెల 2 వ తేదీన స్థానిక టౌనారంగేటు మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలులో జరిగింది. శ్రీ వి. సుబ్బరామిరెడ్డిగారు అధ్యక్షులుగా, శ్రీ పి. వి. సేషయ్యగారు కార్యకర్తగా సభలో పరిషదిలో కార్యవర్గంను ఎన్నుకోబడింది. సమావేశానికి 46 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు.

గూడూరు మునిసిపాలిటీ (నెల్లూరుజిల్లా)

1953 సంవత్సరపు మద్రాసు జిల్లా మునిసిపాలిటీల ఆక్టు సెక్షను 78 ప్రకారం ప్రచురణ చేయడమైనది.

1958 వ సంవత్సరం డిసెంబరు నెల తే 26 వ సూచనల మునిసిపల్ కౌన్సిల్ వారి నెం 809 వ. తీర్మానము మేరకు తే 1.4.1954 వి నుండి యీ క్రింద ఉదహరించిన పన్నుల మద్రాసు జిల్లా మునిసిపాలిటీల ఆక్టు సెక్షను 78 మేరకు, విధించబడునని యాజమాన్యానికి యిచ్చామని తెలుపవలసినదిగా పన్నుల విషయము, ఆక్షేపణ యున్నయెడల, యీ విషయము జరిగిన తేదీనుండి 30 రోజులలోగా గూడూరు మునిసిపాలిటీవారికి తెలుపవచ్చును. సదరు ఆక్షేపణలు తే 30.1.1954 వి తరువాత జరగబోవు గూడూరు మునిసిపల్ కౌన్సిల్ సభలో విచారించబడి పన్నులు విధించు విషయము నిర్ధారణ చేయబడును

1. జిల్లా మునిసిపాలిటీల 81-(1) సెక్షను మేరకు, యీ క్రింద పుదహరించిన ప్రకారం భూమిమీద పన్ను, నీటి పన్నులు మీద పన్ను తేగ [illegible] తే 1.4.1954 వి నుండి [illegible]

[illegible] 2 [illegible].

డి. వి. రెడ్డిరావు

కమీషనరు

మునిసిపాలిటీ - ఆఫీసు

గూడూరు - నెల్లూరు జిల్లా

తే 31.12.1953 వి.

మారుటోరియం ప్రకటనపై మేలుకప్పకడి ఎత్తుపటు

రివెన్యూపద్దుపైచర్చకు శ్రీకోటిరెడ్డిజవాబు

రెండువోట్ల తేడాతో కోతతీర్మానం ఓటమి

["విశాలాంధ్ర" విలేఖరి]

కర్నూలు, జనవరి 6

నేడు ఆంధ్ర శాసనసభలో శ్రీ కడప కోటిరెడ్డిగారు ప్రతిపాదించిన రివెన్యూ పద్దు సభవారి ఆమోదం పొందింది. ప్రతిపక్షం వారు కోత తీర్మానాలపై వోటింగు జరగాలని కోరగా తీర్మానాలకు అనుకూలంగా 64 ప్రతికూలంగా 66 వోట్లు వచ్చినందువల్ల కోత తీర్మానాలు ఓడిపోయినట్లు స్పీకరు ప్రకటించారు.

చర్చకు కోటిరెడ్డిగారు జవాబు చెపుతూ ప్రభుత్వం చేయబలసిన విషయాలను గురించి సభ్యులు వివరంగా చెప్పి వుంటే బాగుండు నన్నారు.

అంత ప్రతిపక్షగాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు లేచి తాము మాట్లాడడానికి 15 నిమిషాల వ్యవధి మాత్రమే యిచ్చారని, అన్ని విషయాలు వివరంగా మాట్లాడాలంటే కనీసం ఒక గంటైనా పట్టుతుందని అన్నారు.

తర్వాత శ్రీ కోటిరెడ్డిగారు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇలా అన్నారు.

భూసంస్కరణ విషయమై ప్రతి రాష్ట్రంలో అచటి తులనబట్టిపై ఎంతవరకు చేయవలసి వుంటుందో చూడమని కేంద్రప్రభుత్వం కోరింది. కొన్ని రాష్ట్రాలలో కమిటీలు ఏర్పడ్డాయి. స్పెషల్ ఆఫీసర్లు ఏర్పడ్డారు. పనిచేస్తున్నారు.

భూవిభాగంపై 10, 20 సంవత్సరాలనుంచి తీర్పైనవి ఆలోచనలు జరుగుతున్నాయి. కాంగ్రెసుకూడా వొక ప్రత్యేక కమిటీని వేసింది. ఈ విషయంలో చాలా అభిప్రాయాలు వెల్లడి అన్నాయి.

పరిశోధుల పన్ను యిచ్చే వారిని మినహాయించి నూరు రూపాయిలు పన్ను యిచ్చేవారికి ఎత్తు మీద వేయడని ప్రతిపక్ష సభ్యులంటున్నారు.

రు 10/- లు యిచ్చేవాన్ని మినహాయించి రు 20/-లు వానికి పన్ను వేస్తాం. మరుసటి సంవత్సరం రు 20/- లు వాడు రు 10/ లు పన్నుకు వస్తాడు. కారణం పిల్లలు, అన్నదమ్ములు పంచుకుని 10/లకు వ్రాయించుకొంటారు.

ఇప్పుడే ఆదాయపన్ను కొరకు భాగాలు పోతున్నారు.

రు 100 లపైన పన్ను వేస్తే హెచ్చు లాభ మెస్తుందని అంటున్నారు. అవిధంగా వేస్తే లెక్కలు పెట్టుటలో నేర్పుగలవుండే అనందర్భాన్ని బట్టి న్యాయమైన ఆఫీసరుకూడా లెక్కలు పరిగా చూడలేరు. ఇప్పుడు అలాంటి పని ప్రభుత్వానికి పనికిరాదు.

సరిచార్జీ వేయాలని ప్రభుత్వం వుద్దేశించింది. ఆవిషయమై ఆలోచన చేశారు. రు 100 లపైన శిస్తు యిచ్చే వారికి రాయలసీమలో రిమినన్ యిచ్చు పద్ధతి వుత్తరువు ప్యాసుచేశారు. రాయలసీమలో చిన్న రైతులకన్న పెద్దరైతులకే యెక్కువ అవస్థలున్నాయి. ఆ విషయంలో అనేక పిటిషన్లు వచ్చాయి.

మారటోరియం గురించి ప్రతిపక్షం కాంగ్రెసు తరఫునకూడా చెప్పుతూ వచ్చారు. మారటోరియం నాశనానికి కారణమైనట్లు కన్నా కీడుచెయ్యకు పనిచేస్తుందని నా అభిప్రాయం. 1930 లో 0-8-0 మించి పన్ను వసూలు చేయకూడదని చట్టం చేశారు. ఈ చట్టం ఏ విధంగా వున్నదానికి అధిక పన్ను చెల్లించినవారు చాలమంది వున్నారు.

మూడు సంవత్సరాలు పన్ను తగ్గించి 100 లకు బాకీ వ్రాయించుకున్నవారు చాలమంది వున్నారు. అలా గాకుండా మరినికొందరు ఆస్తులు తాకట్టు పెట్టుకొని అప్పులు యిచ్చే వారు చాలామందు వున్నారు. చట్టాలు చేయబోయేముందు బాగా ఆలోచించి చేయాలని నా అభిప్రాయం.

బంజరు భూములు విషయంలో ఎవ్వరికి యివ్వకూడదని వున్నది రాష్ట్రంలో కూడా ఉత్తర్వులు చేయలేదే. అర్జీలు పెట్టుకొన్నవారికి యిచ్చుటకు ఆలోచిస్తున్నారు.

బంజరు భూములను లీజులకు ఇచ్చుటకు, ఆ ఫలితం వారు అనుభవించునట్లు చేయుటానికి ఆలోచిస్తాం.

ప్రభుత్వం చేతిలోవున్న భూములను కావాలని కోరేవారికి యిచ్చే విషయంలో పట్టా బుక్కులు లో యావత్తు విషయాలు టాయి. 1 సంవత్సరం లోగా ఈ విషయాన్ని పూర్తి చేస్తాం. జమీందారీ రద్దు విషయం - తీర్పు రద్దుచేయాలని చాలా కాలంనుంచి అనుకొంటూ వచ్చాం. జరిగిన చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాల్సి వచ్చింది. ఇప్పుడున్న చట్టంప్రకారం ఏదోవొక విధమైన పరిహారం ఇవ్వక పోతే కోర్టులు ఒప్పుకోవు.

మీరు చెప్పినట్లు బాత్తిగా పరిహారం ఇవ్వకూడదనేది యిప్పట్లో సాధ్యంకాదు. రాజ్యాంగం మారి నప్పుడు సాధ్యకావుతుంది.

ఎంత తొందరగా సెటిల్‌మెంట్ పూర్తిచేయాలో చేస్తాం. అందుకు అవసరపు సిబ్బంది కావాలి. ఇప్పుడు తగినంత మందిలేరు. సాధ్యమైనంత త్వరలో చేయగలం.

ఇరిగేషన్

కొంత కాలంగా ఇరిగేషన్ విషయంలో కాలయాపన జరిగింది. ఏదో జరిగి దని అనుకొంటే. యెలాంటి జంకు లేకుండా జమీందారీ పాంతాల్లో యిరిగేషన్ పనులు చేస్తాం. కడప పంటకు నీరు వుపయోగించు దాంట్లో ఏదోవున్న చేశారని లచ్చన్నగారు చెప్పారు. గవర్నమెంటుకు లాభం రాకపోయినా ఏటికిపోయే నీటిని కూడా వుపయోగించు కొంటే (పంపు వగైరా లకు) కొంత తగ్గించి పన్ను వేయాల్సి వుంటుంది.

ఏమేమి చేయాలో అదంతా చేయటానికి ఆలోచన చేస్తాం.

(చర్చ వివరాలు 2 వ పేజీలో)

వాయిదా తీర్మానాల తిరస్కృతి

కర్నూలు, జనవరి 6

ఆంధ్ర శాసనసభలో శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి, కోడుగంటి గోవిందరావుగార్లు ప్రస్తావించిన రెండు వాయిదా తీర్మానాలను స్పీకరు శ్రీ నల్లపాటి వెంకటరామయ్యగారు తిరస్కరించారు.

ఎస్. ఎస్. ఎల్. సి. క్లాసులలో విద్యార్థులను డిటెంషన్ చేసే పద్ధతిని గురించి చర్చించాలని శ్రీ లక్ష్మీనారాయణ రెడ్డిగారు వాయిదా తీర్మానం ప్రతిపాదించారు.

మాచ్‌ఖండ్ ప్రాజెక్టుపద్ద కార్మికులు చేయనున్న సమ్మెను గురించి చర్చించాలని శ్రీ గోవిందరావుగారు కోరారు.

ఆంధ్ర శాసనసభ ప్రశ్నోత్తరాలు

కర్నూలు, జనవరి 6

ఆంధ్రరాష్ట్రంలో రెండు "సమాజ విజ్ఞాన" కేంద్రాలు వున్నాయని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కూనేరావు గారడిగిన ప్రశ్నకు జవాబుగా నేడాంధ్ర శాసనసభలో ఉపముఖ్య మంత్రి సంజీవరెడ్డిగారు వెల్లడించారు.

ఈ రెండు కేంద్రాల్లోనూ ఒకటి తూర్పు గోదావరి జిల్లాలోనూ మరొకటి కడప కర్నూలు కాలువ ప్రాంతంలోనూ వున్నాయన్నారు.

సమాజ విజ్ఞాన కేంద్రాలను (కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలను) ప్రారంభించడానికి అనేక జిల్లాల నుంచి సూచనలు వచ్చాయని ఒక ప్రశ్నకు జవాబు ఇస్తూ అన్నారు. అయితే అర్థిక పరిస్థితులు బాగులేనందున ప్రభుత్వం అందుకు ఒప్పుకోవలేదన్నారు.

చేనేత పరిశ్రమాభివృద్ధి

శ్రీ ప్రకడ కోటయ్యగారడిగిన ఒక ప్రశ్నకు జవాబు చెపుతూ చేనేత పరిశ్రమాభివృద్ధికి పంచవర్ష ప్రణాళికలో ప్రత్యేకమైన ఏర్పాటేమీ లేదని మంత్రి పట్టాభిరామారావుగారన్నారు.

పంచాయితీ చట్టం

శ్రీ కుండవల్లి కృష్ణారావు (స్వతంత్ర) గారడిగిన ఒక ప్రశ్నకు స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు జవాబిస్తూ పంచాయితీ చట్టాన్ని మార్చేవుద్దేశం ప్రభుత్వానికి ఇప్పుడేమీ లేదన్నారు. మిమిట్టి మద్రాసు రాష్ట్రములో సూచించిన విధంగా పంచాయితీ చట్టాన్ని మున్ముందు సవరించాలని మాత్రమే ప్రభుత్వ అనుకొంటున్నట్లు చెప్పారు. అయితే ఆ మార్పులు ఏమిటో ఇప్పుడు చెప్పడానికి వీలులేదని అని రమ్యాయనని ఆయన అన్నారు.

ఇటీవల గోదావరి వరదలవల్ల 761 చేనేతవారి ఇళ్లు కూలిపోయాయని శ్రీ ప్రకడ కోటయ్యగారి ప్రశ్నకు మంత్రి కోటిరెడ్డిగారు జవాబిచ్చారు.

సోవియటుతో ఇజ్రాయల్ వర్తక ఒడంబడిక

మాస్కో, జనవరి 5

సోవియటునుండి ఒక లక్షటన్నుల నూనె కప్పయికి ఇజ్రాయల్ ప్రభుత్వం ఒక ఒడంబడిక చేసుకొంటుందని, ఇజ్రాయల్ విదేశాంగశాఖ ఆర్థికసలహాదారు అర్థమాన్ నేడిక్కడ ప్రకటించాడు. ఇజ్రాయల్ ప్రభుత్వంతరఫున తాను ఆ ఒడంబడికపై సంతకం చేశానన్నాడు.

ఈ వర్తక ఒడంబడిక విషయమై అర్థమాన్, ఇక్కడి ఇజ్రాయల్ రాయబార కార్యాలయోద్యోగులు, గత 54 దినాలుగా సోవియట్ ప్రతినిధులతో సంప్రతింపులు సాగించారు.

సోవియట్ కప్పయి చేసే లక్షటన్నులనూనె నిలువ పదిలక్షలడాలర్లకు పైబడి ఉంటుందని అతనన్నాడు. ఇజ్రాయల్‌నుండి 20 వేల టన్నుల నారింజపళ్లు, 6,800 టన్నుల అరటిపళ్లు కొనడానికి సోవియటు ప్రభుత్వం డిసెంబరు 4 వ తేదీన ఒక కాంట్రాక్టు కుదుర్చుకుంది. ఆనళ్ళ మొత్తం విలువ 25 లక్షల డాలర్లు

ఇప్పుడు సోవియటునుండి ఇజ్రాయల్ కొనవున్న లక్షటన్నుల నూనె విలువకూ, ఈ 25 లక్షల డాలర్లలోనే చెల్లు చెట్టుకోడానికి కూడా ఏర్పాటు జరిగిందని అర్థమాన్ వివరించాడు. ఈ ఏర్పాటు తన ప్రభుత్వాని కెంతో సౌకర్యంగా ఉందన్నాడు.

సోవియటునుండి పెద్ద ఎత్తున క్రూడాయిల్ కొనడానికికూడా ఒడంబడిక ఇంచు మించు కుదిరిపోయిందనీ, కొద్ది వివరాలు మాత్రమే మిగిలిఉన్నాయనీ అతను తెలిపాడు.

సోవియటునుండి ఇజ్రాయల్ నిమ్మ నూనెను అన్నిమ్మ, దానికి బదులుగా సోవియట్ కలపను కొనడానికికూడా చర్చలు సాగుతున్నాయన్నాడు.

సోవియట్ ఆఫ్ఘన్ వర్తకం

సోవియటు మోటారుకార్లు, సైకిళ్లు విరివిగా కొనడానికి ఆఫ్ఘను ప్రభుత్వం ఇటీవలనే ఒక వర్తక ఒడంబడిక కుదుర్చుకుంది.

ఇండియాలో కొత్తగా నియమించబడిన బ్రెజిల్ రాయబారి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌కు తన అధికార పత్రాలను సమర్పించారు.

అణుశక్తిపై స్వాతంత్ర్య అమెరికా ప్రాథమిక చర్చలు

వాషింగ్టన్‌లో జరుపుటకు అంగీకారం

మాస్కో, జనవరి 6

అణుశక్తి విషయమై రెండు ప్రభుత్వాలూ ప్రత్యేకంగా సంప్రతింపులు జరపాలన్న అమెరికా సూచనకు సోవియటు లోగడ అంగీకరించింది.

ఈ సంప్రతింపులను గురించిన ప్రాథమిక చర్చలను వాషింగ్టన్‌లో జరపడానికి తాను సమ్మతిస్తున్నానని సోవియట్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

సోవియట్ ప్రభుత్వపు అంగీకారాన్ని సోవియట్ విదేశాంగ మంత్రి మాలాటోవ్, అమెరికా రాయబారి ఛార్లస్ బోహ్లెన్‌కి ఈనాడే తెలియజేశాడు. వీరిద్దరూ కలుసుకోవడం ఈ వారంలో ఇది రెండవసారి.

ఇరాన్‌లో 50మంది అరెస్టు

రాచకుటుంబ హత్యకు ప్రయత్నించారట

టెహరాన్, జనవరి 6

ఇరాన్ రైల్వే శాఖను తరిపాలించే సైనిక గవర్నర్, 50 మందిని అరెస్టు చేయడానికి వుత్తరువు చేశాడు. వారు టెహరాన్ రైల్వే స్టేషన్‌ను ధ్వంసం చేయడానికి డైనమైట్‌ను పెట్టి, రాజకుటుంబానికి హత్యచేయడానికి ప్రయత్నించారట.

మద్యనిషేధం సలహా

(మొదటి పేజీ తరువాయి)

పెట్టడానికి, రాజకీయ ప్రతిష్టంభనను నుండి బయటకి బైటపడడానికి చేసిన ఎత్తుమాత్రమేనని నేను భావిస్తున్నాను. అని శ్రీ జాగిరెడ్డిగారన్నారు.

లచ్చన్నగారి ప్రసంగం

అంతకుముందు కృషీకార్ లోక్ పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్నగారు మాట్లాడుతూ మద్యనిషేధ విధానాన్ని నిశితంగా నిరుద్యోగించారు.

యిది అజాధులకోసమే మేలు చేకూర్చిందని ప్రభుత్వం చేస్తున్నవాదం యుక్తివాదం తప్ప అందులో సరుకు లేదన్నారు.

మద్యనిషేధం కావాలని ప్రజలు కోరడం లేదని, అయినా, ఆ విధానం పూర్తిగా విఫలమయినా ప్రభుత్వం మొండిగా దాన్నే పట్టుకొని పాకులాడుతోందని ఆయన అన్నారు.

ఈ మొండివాదనకు కాంగ్రెసు వారు 1951 ఎన్నికల్లో ఫలితం అనుభవించారనీ అయినా వారు గుణపాఠాలు నేర్చుకొనక పోవడం శోచనీయం అని అన్నారు.

ఈ మద్య నిషేధాన్ని ప్రతిపక్షం వారొక ఆయుధంగా వినియోగించుకొంటున్నారన్న ప్రభుత్వ ఆరోపణను ప్రస్తావించి "మీరు చేతకానివారై ప్రతిపక్షంచేతికి ఒక ఆయుధాన్నిచ్చి వారు దాన్ని ఉపయోగించుకొంటున్నారని గోలచేయడంలో అర్థంలే"దన్నారు. దేశంలో కేలాని గీత పనివారు ఈ నిషేధం ద్వారా నిరుద్యోగు లయారని, వారు తమ కష్టాలన్నింటిని ఇంత కాలం సహించినా ఇక ముందు ఏ మాత్రం సహించబోరని హెచ్చరించారు.

నేటి చర్చలలో శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డి, జి. సి. కొండయ్య, వీరన్నపడాల్, కృష్ణంరాజుబహదూర్, చల్లా సుబ్బారాయుడు, కొరపాటి పట్టాభిరామయ్య, గంగయ్యనాయుడు, కావలి సాంబశివ, కె. వరదాచారి, సిద్దన్నగౌడు, సాగి సూర్యనారాయణరాజు, క్రోవి రామమూర్తి చౌదరి, గారలుపాడా పాల్గొన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ కాంతప్ప గారు మద్యనిషేధాన్ని సమర్థిస్తూ మాట్లాడారు. ఆయన కల్లు సారాబు కల్లక్కగే పేటుపై పద్యాలూ, శ్లోకాలూ చదివి వినిపించారు:

కల్లు అంటే—
కలహాలకు కల్పవల్లి
ఖూనీలకు కుల దేవత
రంకు తనాలకు రాచబాట
— అన్నారు.

తొలిరోజు చర్చలు

నిన్న రివెన్యూపద్దును సభవారు ఆమోదించగానే మంత్రి పట్టాభిరామారావుగారు 1 లక్ష 64 వేల రూపాయిల ఎక్సయిజ్ పద్దును సభవారి ఆమోదానికి ప్రతిపాదించారు.

ఆ తర్వాత మద్య నిషేధచట్టాన్ని రద్దు చేయాలని శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి (స్వతంత్ర) సి. వి. కె. రావు (కమ్యూనిస్టు) గారలు కోత తీర్మానాలు ప్రతిపాదించారు.

ఈ కోత తీర్మానాలను సమర్థిస్తూ శ్రీ గారపాటి సత్యనారాయణ (కమ్యూనిస్టు) గారు ప్రసంగించారు.

ఆయనిలా అన్నారు:

మద్యనిషేధం పూర్తిగా విఫలమయిందని అనడం మంత్రిగారికిష్టం లేకపోయినా కొనసాగ ఒప్పుకొనకతప్పదు. మద్యనిషేధంవల్ల నిరుద్యోగులైన జేలాది గీతకార్మికుల కళ్ళ నీళ్ళు తుడవటానికి మద్యనిషేధ పరిశీలన సంఘాన్ని ప్రభుత్వంవారు నియమించారు.

ఈవిచారణ సంఘంవారికోసమని 20-30 వేల రూపాయిలను ఖర్చుపెట్టే దానికన్నా మద్య నిషేధాన్ని రద్దుచేయడంఉచితంకాదా? ప్రజలఆర్థిక స్థాయి పెరిగినప్పుడు-సంస్కృతి పెరుగినప్పుడు తమంత తాముగానే ఈ తాగుడును విడిచిపెడతారు.

మద్యనిషేధాన్ని అమలు పరచడానికి ఏర్పడిన శాఖలో అంచగొండితనం మితిమీరిపోతోంది. పశ్చిమ గోదావరి జిల్లాలో దొంగ సారాయి కాచేవాళ్ళతో లావాదేవీలు పెట్టుకొని ఒక నవీన స్పెక్టరు వేలాలని దూసాయిలు గడిస్తున్నాడు.

మద్య నిషేధం వల్ల వృత్తి పడిపోయిన గీత కార్మికులకు బంజరు భూములిస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసింది. కాని ఇంతవరకూ అట్టిజీమీ ఆచరణలో పెట్టలేదు.

సత్యాహింసల పద్ధతి

మద్యనిషేధాన్ని రద్దు చేయకుండా ఒక్క ప్రతిపక్షం వారే కాకుండా ప్రభుత్వపక్షంవారు కూడా కోరుతున్నారు. అయితే మద్య నిషేధాన్ని రద్దు చేయాలని ప్రభుత్వపక్షం వారు ప్రతిపక్షంవారన్న ఇంకా బిగ్గరగా అరుస్తారేగాని వోటింగు సమయం వచ్చేసరికి వారు ప్రభుత్వాన్ని బలపరుస్తారు.

అలాగ వారు బలపరచక తప్పదు. ఇది మీ సత్యాహింసల పద్ధతి. ప్రభుత్వం ఇప్పటికైనా తన మిథ్యాప్రతిష్టను విడనాడి మద్యనిషేధాన్ని రద్దుచేయాలని కోరుతున్నాను.

శ్రీ సత్యనారాయణగారు మాట్లాడుతూండగానే శ్రీ సి. వి. కె. రావుగారు శాకినాడ గీతపనివారు ఇచ్చిన ఒక మెమొరాండాన్ని సభవారికి సమర్పించారు. అలాగే మద్యనిషేధాన్ని రద్దుచేయాలని ఏడు వేల సంతకాలుగల ఒక మహజరును శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డిగారు సమర్పించారు.

ఆ మెమొరాండంలో గల విషయాలు చదివి వినిపించలసిందని స్పీకరు కోరగా శ్రీ సి. వి. కె. రావు, శ్రీలక్ష్మీనారాయణరెడ్డిగారలు వాటిని చదివి సభవారికి వినిపించారు.

అనంతరం కాంగ్రెసు సభ్యుడు శ్రీ కాగభూషణంగారు మాట్లాడుతూ వుండగా సభ నేటికి వాయిదాపడింది.

విద్యార్థుల డిటెన్షన్ పద్ధతి రద్దు

ఆంధ్ర ప్రభుత్వ ఉత్తర్వు

కర్నూలు, జనవరి 6

ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులను డిటెంషన్ చేసే పద్ధతిని తక్షణం నిలుపు చేయాలని ఆంధ్ర ప్రభుత్వంవారు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఇక్కడ అధికార పూర్వకంగా ప్రకటించబడినది.

పాక్-అమెరికా సంప్రతింపుల పట్ల బ్రిటన్ వైఖరి

లండన్, జనవరి 25

పాక్-అమెరికా సైనికసంప్రతింపులను గురించి ఎప్పటికప్పుడు ఆ రెండు దేశాలు తమకు భోగట్టా తెలియజేస్తున్నాయని ఒక బ్రిటిషు విదేశాంగ కార్యాలయ ఉద్యోగి తెలియజేశారు.

పాక్-అమెరికా సైనిక సంప్రతింపులు బ్రిటన్ అభిప్రాయాలు లేమిటని ప్రశ్నించగా ఇప్పుడా సమస్యపై ఎట్టి ప్రకటన చేయడానికి తాము సిద్ధంగా లేమని అతడన్నాడు.

బజారు ధరలు

విజయవాడ, జనవరి 7

(మధ్యాహ్నం గం. 8-0)

బంగారం ధరలు

	రు.	అ	పై.
మేలిమి : తోలా	82	12	0
మాసా	82	0	0
నవరాసు	56	12	0
వెండి : 100 తులములు	154	0	0
1 తులము	1	9	0

ధాన్యం ధరలు

	పాత		కొత్త	
24 సెంబరు రు.	28	0 0	22	0 0
వంకసన్నాలు	27	0 0	21	4 0
12 సెంబరు	24	8 0	20	8 0
అక్కుళ్ళు	24	4 0	19	8 0
కనుము	24	0 0	19	0 0
కొణామణి	24	0 0	19	0 0

బియ్యం ధరలు

	పాత
24 సెంబరు	65 0 0
వంక సన్నాలు	60 0 0
12 సెంబరు	55 0 0
అక్కుళ్ళు	55 0 0
కనుము	54 0 0
కొణామణి	54 0 0

అపరాలు

మినుములు 240 పౌ॥	49/-	50 0 0
కందులు కొత్తవి	30/-	30 8 0
పాత		32 0-0
నల్ల పెసలు (మూగాణి)		38 0 0
పచ్చపెసలు 230 పౌ॥ (మూగాణి)		36 0 0
పచ్చపెసలు (మెట్టవి)		38 8 0
పెసరలు		48 0 0
ధనియాలు 90 పౌనులు		26 0 0
ఉలవలు		32 0 0
ఆముదాలు		42 0 0
శనగదార (ఉయ్యూరు)		92 0 0
,, (విదేశి)		88 8 0
తెల్ల జీలకర్ర		5 4 0
మిర్చి మణుకు	25/-	30 0 0
కేసరి పెసరపప్పు 177 పౌ॥		58 4 0
,, నూనె మణుకు		15 10 0
,, కేజీ 160 పౌ॥		14 10 0
,, పుడ్డిపిండి 160 పౌ॥		16 8-0
కొబ్బరికాయలు 1000 కొత్త		176 0-0
కొబ్బరినూనె డబ్బా		88 4 0
పసుపు పుట్టి		235 0 0
నంచులు 100		97 4 0

మాతృభాషలో ప్రభుత్వ వ్యవహారాలు సాగిస్తున్న సోవియట్ రిపబ్లికులు

సోవియట్‌లో ప్రాంతీయ, జాతీయ భాషల స్థానాన్ని గురించి సోవియట్ శాస్త్రజ్ఞుని వివరణ

హైద్రాబాద్, జనవరి 6

"సోవియటు యూనియనులో జాతీయభాషగా రష్యను భాషే వున్నా రిపబ్లికులలో అక్కడక్కడి మాతృభాషయే ప్రభుత్వభాషగా వుంటుంది. ఆ భాషలోనే విద్యాబోధ జరుగుతుంది" అని సోవియటు విజ్ఞానవేత్త అలగ్జాండ్రోవ్ ఇక్కడ పత్రికా విలేఖరుల సభలో నేడు చెప్పాడు.

"1947 నుంచీ అణుశక్తిని సోవియటు యూనియను ప్రజోపయోగకర విధానాలకై ఉపయోగిస్తూంది." అని జి. ఎఫ్. అలగ్జాండ్రోవు పత్రికా విలేఖరులతో సభలో వివరించాడు. హైద్రాబాద్‌లో జరుగుతున్న భారత విజ్ఞాన వేత్తల మహాసభకు వచ్చిన సోవియటు ప్రతినిధి వర్గానికి అలగ్జాండ్రోవు నాయకుడు.

డాక్టర్ నజరోవ్ అనే మరియొక ప్రతినిధి రేడియో ధార్మికశక్తిగల మూల పదార్థాలను తమ దేశంలో విజ్ఞాన పరిశోధనలకు వినియోగిస్తున్నామని చెప్పాడు.

డాక్టర్ ఎంగ్లెన్‌టార్ట్ అనే మరొక ప్రతినిధి సోవియటు యూనియనులో గడచిన 5 ఏళ్ళలోనూ శాస్త్ర విజ్ఞానంలో వచ్చిన అభివృద్ధిని వివరించాడు. ప్రతిసంవత్సరం పట్టభద్రులయి వేలాది పోస్టు గ్రాడ్యుయేట్లయి వేలాది రెండు లక్షలమంది కాలేజీలలో తయారయి వస్తున్నారని చెప్పారు. ప్రతి రిపబ్లికులోనూ అక్కడి మాతృభాషలోనే విద్య నేర్పబడుతూందని ఆయన అన్నాడు.

డాక్టర్ జి. ఎఫ్. అలగ్జాండ్రోవ్ యుద్ధం వలన కలిగిన నష్టాలను, వానిని తొలగించు కొనేటందుకు చేసిన ప్రయత్నాలను వివరిస్తూ ఇల్లా అన్నారు.

"పారిశ్రామిక, వ్యవసాయి కరంగాలలో యుద్ధ నష్టాలు 1950-51 నాటికి సరిచేయబడ్డాయి. గత సంవత్సరం ఆఖరునాటికి సోవియట్లలో పారిశ్రామికోత్పత్తి 1941 నాటి దానికి రెండున్నర రెట్లుయింది.

"1950 లో సోవియటు యూనియను ఒక పంచవర్ష ప్రణాళికను జయప్రదంగా పూర్తి అవుతుంది. భారీ పరిశ్రమలతో సమానంగా దానితోపాటుగనే ప్రజోపయోగకర వస్తువుల పరిశ్రమలను, వ్యవసాయాన్నీ కూడా వృద్ధిపరచడం ఈపంచవర్ష ప్రణాళికలో ముఖ్యాంశం. సోవియట్లలో ఆహారపదార్థాలు బాగా ఉత్పత్తి అవుతున్నాయి. పైకాలు, ఫ్రాన్సును, ఇటలీకి, ఇతర యూరపియను దేశాలకు ఆహారపదార్థాలను సరఫరా కోవడమే కాగలదన్నారు. బొంబాయి పద్ధతిని ఇతర రాష్ట్రాలు కూడా అనుసరించడం సమంజసం కాగలదని ఆయన పేర్కొన్నారు.

"సోవియటు యూనియనులో రమారమి నూట పదహారు భాషలున్నాయి. ప్రతి రిపబ్లికులోనూ అక్కడి భాషయే ప్రభుత్వ భాష. జాతీయభాష అయిన రష్యనును ప్రతి విద్యార్థీ నేర్చుకొంటాడు. ఇవిగాక ఇంగ్లీషు, ఫ్రెంచి, జర్మనీలలో ఒక విదేశ భాషను వారు నేర్చుకొంటారు

బోధనా భాషగా ఇంగ్లీషుకు స్వస్తి

బొంబాయి ప్రాథమిక సెకండరీ స్కూళ్ళలో

బొంబాయి, జనవరి 6

ఇంగ్లీషు బోధనా భాషగా గల ప్రాథమిక, సెకండరీ స్కూళ్ళలో ఆంగ్లో - ఇండియన్‌లను, ఆసియా దేశాలకు చెందనివారిని తప్ప ఇతరులను జేర్చుకోరాదని బొంబాయి ప్రభుత్వం ఒక నిషేధాజ్ఞను జారీ చేసింది.

ఆ విధంగా ఆంగ్లో - ఇండియన్ స్కూళ్ళతో సహా అన్ని స్కూళ్ళను సర్క్యులర్లు జారీచేయబడినాయికూడా.

ఈ సర్క్యులర్‌లో ఇంతకు ముందు నుండి ఇంగ్లీషు బోధనా భాషగాగల విద్యార్థులను వారికోర్సు పూర్తి అయ్యేంతవరకూ మినహాయించారు. ఈ సర్క్యులర్‌తో పాటు ఆంగ్లో - ఇండియన్ స్కూళ్లమేనేజర్లకు మరొక సర్క్యులర్ జారీచేస్తూ క్రమేణా ఆ స్కూళ్ళలో హిందీకాని, మరొక జాతీయ భాషగాని ప్రవేశ పెట్టవలసిందిగా సలహా ఇచ్చారు.

ప్రభుత్వ నూతన విద్యావిధానాన్ని మంత్రిగా పిలిఖిదల సమావేశంలో వివరించుతూ విద్యామంత్రి శ్రీ మినగర్ దేశాయి ప్రాథమిక, సెకండరీ దశల్లో ఇంగ్లీషును బోధనా భాషగా కొనసాగించడం విద్యా విషయంకంగా సరియైన పద్ధతి కాదని స్పష్టంచేశారు.

భారతీయ సాంకేతిక, భారతీయ సంస్కృతి దృష్ట్యా మాధ్యమిక విదేశ పాఠశాలలు ప్రవేశపెట్టిన ఇంగ్లీషును కొనసాగించడం కాదని మంత్రిత్వాన్ని కోరుతూ తీర్మానం ప్రతిపాదించారు.

నర్సాపురం మోటారు కార్మిక తగాయిదా

ట్రిబ్యునల్‌కు పంపే ఆలోచనలో ఉందని మంత్రుల హామీ

కర్నూలు జనవరి 6

శాసనసభ్యులు పడాల అన్నపూర్ణమ్మ దొరరావు, భూపతిరాజు లక్ష్మీనరసరాజు, యం. వి. కృష్ణం, గారపాటి సత్యనారాయణగార్లు 1 వ తేదీన ట్రాన్సుపోర్టు, పోలీసు శాఖామాత్యులను శ్రీ సంజీవరెడ్డిగారిని, కార్మిక మంత్రిగారైన శ్రీ సుబ్బయ్యగారిని కలుసుకొని పశ్చిమగోదావరి జిల్లాలోని నర్సాపురం, భీమవరం బస్సు ట్రాన్సుపోర్టు తగాయిదానుగూర్చి చట్ట విరుద్ధంగా కార్మికుల్ని తొలగించడం, అన్యాయపు కేసులు బనాయించడం గూర్చి తెలియజేశారు.

రాయబారపద్ధతికి మంత్రులు సమాధానం చెబుతూ తర్కర్లపై పెట్టబడిన కేసుల్ని ఎత్తివేయగలమని వాగ్దానము చేశారు. నర్సాపురం సహకార కూడా ట్రిబ్యునల్‌కు పంపిలేందుకై ఎంక్వయిరీకి పంపియున్నామని దాన్నికై వేచియున్నామని తెలియజేశారు.

మాటి మాటికీ తలెత్తుతున్న మోటారు కార్మిక సమస్యలంతటికి విచారించేందుకు ఒక కమిటీ కూడా తక్షణం నియమింపబడుతుందని వాగ్దానం చేశారు.

మార్చి మాసంలో రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ఆంధ్రమూడి దీవులను దర్శించుతారని తెలుస్తోంది.

కెనడానుండి 120 ఇంజన్ల సప్లయి

న్యూఢిల్లీ, జనవరి 6

ఇండియా ప్రభుత్వం కోర్కెపై కెనడా ప్రభుత్వం భారత దేశానికి 120 రైల్వే ఇంజన్లను సరఫరా చేయడానికి ఆమోదించినదని తెలుస్తోంది. ఆర్డర్ ఇచ్చిన 10 మాసాల తరువాత నెలకు 6 ఇంజన్ల చొప్పున ఇండియాకు సరఫరాచేసే విధంగా ఒడంబడిక కుదిరింది.

ప్రభుత్వ ధోరణిని విరసిస్తూ వాకౌట్

హైద్రాబాద్ అసెంబ్లీలో ఫ్రంట్ యు. పి. పిల విద్య డిమాండు

హైద్రాబాద్, జనవరి 6

నేడు హైద్రాబాద్ శాసనసభలో కాలుదారీ బిల్లు 34 వ క్లాజుపై జరిగిన వోటింగు సందర్భంలో 61 మంది ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. ప్రతిపక్షం యొక్క దృఢధాలను ప్రభుత్వం బిల్లులో ఏ మాత్రమూ అవకాశం వ్యవధి లేదని వారు ప్రకటించి అసమ్మతిగా వాకౌట్ చేశారు.

భూములలో వ్యవసాయ కర్మధులను పరిశీలించి లెక్కలు తీయడం, అదనపు భూముల స్వాధీనం చేసుకోవడానికి సంబంధించిన ఆ క్లాజు 66 : 62 వోట్లతో సభలో పాస్ అయింది.

తన వాకౌట్‌లో ప్రతిపక్షంలోని ప్రముఖ సభ్యులు యం. రెడ్ పీపుల్స్ పార్టీ సభ్యులు మాట్లాడారు.

సంపాదకులు: మద్రాపకులు, ప్రచురణకర్త :— శాస్త్రిగడ్డ రాజగోపాలరావు :— ముద్రణ